నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 17-5-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-201 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 250 | పేజీలు: 4 | వెల: రూ.1/-

సిబిఎస్ఇ పరీక్షలు వాయిదా

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్‌వల్ల దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు మూతపడ్డాయి. దాంతో అన్ని రకాల పరీక్షలు వాయిదాపడ్డాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కూడా 10, 12వ తరగతి పరీక్షలను వాయిదా వేసింది. అయితే, గత 50 రోజులుగా లాక్‌డౌన్ కొనసాగుతున్నా దేశంలో కేసుల సంఖ్య ఏమాత్రం తగ్గడంలేదు. మరోవైపు నూతన విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే గడువు దగ్గర పడుతున్నది. ఈ నేపథ్యంలో వాయిదాపడ్డ సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలను జూలై 1 నుంచి 15 వరకు నిర్వహిం చాలని బోర్డు ఇటీవల నిర్ణయించింది. అయితే, పరీక్షల తేదీలతో కూడిన డీటెయిల్డ్ షెడ్యూల్‌ను వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ శనివారం ఉదయం ఒక ప్రకటన చేసింది. సీబీఎస్ఈ పరీక్షల డీటెయిల్డ్ షెడ్యూల్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది.

.ఆన్‌లైన్‌లోమామిడి పళ్లను సరఫరా చేసేందుకు ఉద్దేశించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి

ఇంటికే సేంద్రియ మామిడిపళ్ల సరఫరా

వెబ్‌పోర్టల్ ప్రారంభించిన మంత్రి నిరంజన్

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): బంజారాహిల్స్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో సేంద్రియ మామిడి పండ్లను ఆన్‌లైన్‌లో అందజేసేందుకు ఏర్పాటు చేసిన వెబ్ పోర్టల్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. టీఎన్ ఆగ్రోస్ సహకారంతో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లకు పండ్లను సరఫరా చేయనున్నారు. వెబ్‌పోర్టల్ ద్వారా సేంద్రీయ మామిడిపండ్లను ప్రజలకు అందించనున్నారు. ఈ సందర్భంగా పోర్టల్ నిర్వాహకులను మంత్రి నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. కరోనాతో అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొని ఉందని తెలిపారు. ప్రపంచానికి అన్నం పెట్టే రైతాంగానికి అందరం బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మామిడి, బత్తాయి తదితర పంటలను వినియోగదారుల ఇంటికే తరలించేందుకు ప్రభుత్వ సంస్థలతో పాటు వాటి సహకారంతో అనేక ఇతర సంస్థలు పని చేస్తున్నాయని చెప్పారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఈ విధంగా అందరూ ముందుకు వచ్చి రైతులకు తోడ్పాటునివ్వడం సంతోషించదగ్గ విషయమని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

కరోనా వైరస్ వ్యాక్సిన్ తయారీని వేగవంతం

ఆపరేషన్ వార్ప్ స్పీడ్ వివరాలు వెల్లడించిన ట్రంప్

వాషింగ్టన్,మే16(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ తయారీని వేగవంతం చేశారు. దీని కోసం అమెరికా ఆపరేషన్ వార్ప్ స్పీడ్ చేపట్టింది. ఈ ఏడాది చివరిలోగా కరోనా వైరస్‌కు వ్యాక్సిన్ వస్తుందని అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. వ్యాక్సిన్ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసేందుకు ఆపరేషన్ వార్ప్ స్పీడ్ చేపట్టినట్లు చెప్పారు. ఒకవేళ వ్యాక్సిన్‌ను కొనుగొనలేకపోయినా.. అమెరికా మాత్రం సాధారణ జీవన పద్ధతుల్ని అలవాటు చేసుకోవాల్సి వస్తుందని ట్రంప్ అన్నారు. వైట్‌హౌజ్‌లోని రోజ్‌గార్డెన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆపరేషన్ వార్ప్ స్పీడ్‌కు సంబంధించి వివరాలను ట్రంప్ వెల్లడించారు. ఆ సమయంలో వైద్య, సైన్య, క్యాబినెట్ అధికారులు కూడా ఉన్నారు. ఆపరేషన్ వార్ప్ స్పీడ్‌ను ఆయన మన్‌హట్టన్ ప్రాజెక్టుతో పోల్చారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో తొలి న్యూక్లియర్ ఆయుధాన్ని కనుగొనేందుకు ఆ ఆపరేషన్ చేపట్టారు. ఆపరేషన్ వార్ప్ స్పీడ్ అంటే.. ఇది భారీ ఆపరేషన్ అని, చాలా వేగంగా వ్యాక్సిన్ తయారీ పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. దీంట్లో సైన్యం కూడా భాగస్వామ్యం అయినట్లు ఆయన చెప్పారు. వ్యాక్సిన్ తయారీలో సుమారు 14 మేటి కంపెనీలు ఉన్నాయన్నారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం కేవలం కొన్ని కంపెనీలపైనే పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తిగా ఉందన్నారు. ఈ ఆపరేషన్‌లో గ్లాక్సోస్మిత ÷-లక్సైన్ సీఈవో మాన్‌సెఫ్ స్లావోయి చీఫ్ అడ్వైజర్‌గా ఉంటారు. ఈ ప్రోగ్రామ్‌లో యూఎస్ ఆర్మీ మెటీరియల్ కమాండ్‌కు చెందిన జనరల్ గుస్తావే పెర్నా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఉంటారు. వాక్సిన్ అభివృద్ధిలో చైనాతో పాటు ఇతర దేశాలతోనూ కలిసి పనిచేయనున్నట్లు చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా 46,28,821 కరోనా కేసులు

ఇప్పటివరకు 3,08,654 మంది బాధితులు మృతి

న్యూయార్క్,మే16(ఆర్ఎన్ఎ): ప్రపంచ దేశాలను వణికిస్తున్నది కరోనా వైరస్. ఈ మహమ్మారి ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు 46,28,821 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ బారిన పడిన వారిలో ఇప్పటివరకు 3,08,654 మంది బాధితులు మృతిచెందారు. అన్ని దేశాల్లో కలిపి 17,59,702 బాధితులు కోలుకున్నారు. మరో 25,60,465 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దేశాల వారీగా చూస్తే.. అమెరికాలో గత 24 గంటల్లో 26,493 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో అగ్రరాజ్యం మొత్తం 14,84,285 కరోనా కేసులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. దేశంలో ఇప్పటివరకు 88,507 మంది బాధితులు మరణించారు. మరో 10,68,027 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. కరోనా కేసుల్లో రెండో స్థానంలో ఉన్న స్పెయిన్‌లో 2,74,367 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దేశంలో ఇప్పటివరకు 27,459 మంది మరణించారు. మూడోస్థానానికి దూసుకువచ్చిన రష్యాలో ఇప్పటివరకు 2,62,843 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ ప్రభావంతో 2418 మంది మృతిచెందారు. దేశంలో ఇంకా 2,02,199 కేసులు యాక్టివ్‌గా ఉండగా, 58,226 మంది కోలుకున్నారు. యూకేలో మొత్తం 2,36,711 కరోనా పాజిటివ్ కేసులు ఉండగా, 33,998 మంది బాధితులు మరణించారు. ఇటలీలో ఇప్పటివరకు 2,23,885 కరోనా కేసులు నమోదవగా, 31,610 మంది మృతిచెందారు. 2,20,291 పాజిటివ్ కేసులతో బ్రెజిల్ ఆరో స్థానంలో ఉండగా, 1,79,506 కరోనా కేసులతో ఫ్రాన్స్ ఏడో స్థానంలో ఉన్నది. ఇక 85940 కేసులతో చైనాను దాటింది. దేశంలో ఇప్పటివరకు 2753 మంది మరణించారు.

వలసకూలీల లారీ బోల్తా: 30మందికి గాయాలు

నిర్మల్,మే16(ఆర్ఎన్ఎ): జిల్లా కేంద్రం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముప్పై మంది వలస కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. లాక్‌డౌన్ నేపథ్యంలో వలస కూలీలతో వెళ్తున్న లారీ నిర్మల్ మండలంలోని కొండాపూర్ వద్ద బోల్తా పడింది. ప్రమాద సమయంలో లారీలో మొత్తం 60 మంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గాయపడిన వారిని నిర్మల్ ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ వలస కూలీలంతా ఉత్తరప్రదేశ్‌కు చెందినవారిగా గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాద కారణాలను తెలుసుకుంటున్నారు.

సిఎం కెసిఆర్‌కు 35లక్షల చెక్కు అందచేత

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): కరోనా వివత్తును సమర్థవంతంగా ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి పలువురు మానవతావాదులు అండగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి చేయూతగా తెలంగాణ కాటన్ మిల్లర్స్, ట్రేడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో సీఎం కేసీఆర్‌కు రూ. 35 లక్షల చెక్కును అందజేశారు. సీఎం కేసీఆర్‌కు చెక్కు అందజేసిన వారిలో తెలంగాణ కాటన్ మిలర్స్, ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేశ్ ఉన్నారు.

చరిత్రలో నేటినిజం

1

(మే 17 శాంతకుమారి జయంతి..)

-రాధశ్రీ

సెల్: 9494481210

పెరుగుతున్న పాజిటివ్ కేసుల సంఖ్య

24 గంటల్లో 3,970 కోవిడ్-19 పాజిటివ్ కేసులు

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): భారత్‌లో కరోనా పాజిటివ్ కేసులు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. గడిచిన 24 గంటల్లో 3,970 కోవిడ్-19 పాజిటివ్ కేసులు, 103 మరణాలు నమోదయ్యాయని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశంలో మొత్తం కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 85,940కు చేరింది. అందులో 53,035 యాక్టివ్ కేసులున్నాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 30,153మంది కరోనా బాధితులు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. కోవిడ్ మహమ్మారితో 2,752 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అటు మహారాష్ట్రలో కరోనా వైరస్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఇప్పటివరకు మహారాష్ట్రలో కరోనా కేసులు 29,100 చేరాయి. అందులో ప్రస్తుతం 21,468 మంది బాధితులు చికిత్స పొందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,068 కరోనా వైరస్ కభళించగా.. 6564 మంది కోవిడ్ తో కోలుకున్నారు. ఈ కరోనా భూతం మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తోంది.

కరోనాకు మరో ఇద్దరు పోలీసుల బలి

ముంబయి,మే16(ఆర్ఎన్ఎ): మహారాష్ట్ర రాజధాని ముంబయిలో కరోనా వైరస్ కరాళ నృత్యం చేస్తోంది. కరోనా వైరస్ ముంబయి మహానగరాన్ని అతలాకుతలం చేస్తోంది. మహారాష్ట్రలో అత్యధికంగా 29,100 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. 1,068 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ముంబయిలో కరోనా అలజడి నృష్టిస్తోంది. కరోనాతో ఇద్దరు ఏఎస్ఐలు చనిపోయారు. 57 ఏళ్ల అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ శుక్రవారం కరోనాతో మృతి చెందాడు. మరో ఏఎస్ఐకి కూడా కరోనా పాజిటివ్ నిర్ధారణ కావడంతో చికిత్స పొందుతున్నాడు. అతను బాత్‌రూమ్‌లోనే కుప్పకూలిపోయాడు. మహారాష్ట్రలో ఇప్పటి వరకు కరోనాతో 11 మంది పోలీసులు చనిపోగా, 8 మంది ముంబయికి చెందిన వారే.

గ్రేటర్ పరిధిలో విస్తరిస్తున్న పాజిటివ్ కేసులు

బర్త్‌డే పార్టీలో పాల్గొన్న 23మందికి తగిలిన కరోనా

మాదన్నపేట ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): జీహెచ్ఎంసీ పరిధిలో కరోనా విజృంభిస్తోంది. మాదన్నపేటలోని ఒక అపార్ట్‌మెంట్‌లో 23 మందికి కరోనా పాజిటివ్ ఉన్నట్లు నిర్ధారించారు. చైతన్యపురి ప్రశాంతినగర్‌లో మహిళకు కరోనా పాజిటీవ్, చందానగర్ జవహర్‌నగర్ రోడ్డులో 80 ఏళ్ల వృద్ధురాలికి పాజిటివ్.. అలాగే పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో తండ్రీ, కుమారుడికి కరోనా వైరస్ సోకినట్లు సమాచారం. తండ్రి ఒక పరిశ్రమలో చేస్తున్నట్టు గుర్తించిన అధికారులు ప్రైమరీ కాంటాక్ట్స్‌పై ఆరా తీస్తున్నారు. కరోనా వైరస్ నివారణలో భౌతిక దూరం పాటించకపోవడంతో జరిగే అనర్థాలపై ప్రభుత్వాలు, పోలీసులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నా... ఇంకా చాలా మంది నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు. దీనికి తాజా నిదర్శనం నగరంలోని సంతోష్ నగర్ మాదన్నపేట్ సంఘటన. స్థానిక ఓ అపార్ట్ మెంటల్‌లో నివాసం ఉండే 23 మందిలో కరోనా పాజిటివ్ లక్షణాలు బయటపడ్డాయి. ఇటీవల అపార్ట్ మెంట్‌లో జరిగిన ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి బర్త్ డే సెలబ్రేషన్స్‌లో వీరంతా పాల్గొన్నారు. బర్త్ డే వేడుకలతో కరోనా వైరస్ విస్తరించింది. బర్త్ డే వేడుకలకు హాజరైన మరో ఐదుగురికి పాజిటివ్ ఉన్నట్టు తేలిందని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. మాదన్నపేటను కంటైన్మెంట్ క్లస్టర్‌గా మార్చడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది.

యూపిలో మరో ఘోర రోడ్డు ప్రమాదం-రెండు ట్రక్కులు ఢీకొని

24 మంది కూలీల మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోడీ, సిఎం యోగి

లక్నో,మే16(ఆర్ఎన్ఎ): వసలకూలీలను మృత్యువు వెన్నాడుతూనే ఉంది. ప్రభుత్వాల నిర్లక్ష్యంకారణంగా వారు మృత్యు వాత పడుతున్నారు. కరోనా లాక్‌డౌన్‌తో వలస కూలీల వెతలు తీవ్రమయ్యాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని ఔరయ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రెండు ట్రక్కులు ఢీకొనడంతో 24 మంది వలస కూలీలు మృతిచెందారు.

సుమారు ఇరవై మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ నుంచి వలస కూలీలతో ఉత్తరప్రదేశ్‌కు వెళ్తున్న ట్రక్కు శనివారం తెల్లవారు జామున 3 గంటల 30 నిమిషాల సమయంలో ఔరయ వద్ద మరో ట్రక్కును ఢీకొట్టింది. ఇందులో బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. పొట్టకూటి కోసం వేలాది మంది కూలీలు దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లార్. లాక్‌డౌన్‌తో పనులు లేకపోవడంతో వారి స్వస్థలాలకు బయల్దేరు. ఇలా వెళ్తున్న సమయంలో రోడ్డు ప్రమాదాల బారినపడి మరణిస్తున్నారు. ఇటీవల మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద రైల్వే ట్రాక్‌పై నిద్రిస్తున్న వలస కూలీలపై నుంచి గూడ్సురైలు వెళ్లింది. ఈ ప్రమాదంలో 16 మంది మరణించారు. అదేవిధంగా హైదరాబాద్ నుంచి ఒడిశాకు కాలినడకన వెళ్తున్న ఓ యువకుడు వడదెబ్బ తగలడంతో భద్రాచలంలో మరణించాడు. ఈ ప్రమాద ఘటనపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ తీవ్ర సంతాపం తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఉత్తరప్రదేశ్ ప్రమాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. యూపీ ప్రభుత్వం సహాయక చర్యల్లో పాల్గొన్నదని మోదీ తెలిపారు. యూపీలోని ఔరయ వద్ద రెండు ట్రక్కులు ఢీకొనడంతో 24 మంది వలస కూలీలు మృతి చెందిన విషయం విదితమే. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ నుంచి వలస కూలీలతో ఉత్తరప్రదేశ్‌కు వెళ్తున్న ట్రక్కు శనివారం తెల్లవారు జామున 3–రు. గంటల 30 నిమిషాల సమయంలో ఔరయ వద్ద మరో ట్రక్కును ఢీకొట్టింది. ఇందులో బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందినవారే ఎక్కువగా ఉన్నారు.

సర్కార్ నిర్లక్ష్యమే కారణం: మాయావతి

ఉత్తరప్రదేశ్‌లో శనివారం జరిగిన జౌరియా ప్రమాదం యూపీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని బహుజన్ సమాజ్‌వాది పార్టీ అధినేత్రి మాయావతి మండిపడ్డారు. వారి వల్లే జౌరియా ప్రమాదం జరిగిందని ఆరోపించారు. శనివారం ఉత్తరప్రదేశ్‌లోని ఔరియా వద్ద కొంత మంది వలసకూలీలు రాజస్థాన్ నుంచి గోరఖ్‌పూర్ ట్రక్‌లో వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో ట్రక్ ఢీకొని 24 మంది మరణించారు. ఈ ఘటనపై పై మాయావతి శనివారం మీడియాతో మాట్లాడుతూ ...'రాష్ట్రంలోకి వచ్చే, వెళ్లే వారికి సంబంధించి అన్ని బాధ్యతలను ప్రభుత్వమే తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. కానీ ఈ విషయాన్ని అధికారులు పెద్దగా పట్టించుకోలేదు. అందుకే ఈ ప్రమాదం జరిగింది' అని ఆమె ఆరోపించారు.

దీనికి కారణమైన అధికారులందరిపై చర్యలు తీసుకోవాలని ఆమె ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కి విజ్ఞప్తి చేశారు. అలాగే బాధితుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అందజేయాలని కూడా మాయవతి కోరారు. దీంతోపాటు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని విన్నవించారు. అదేవిధంగా వలసకూలీలు ఎవరూ కాలినడకన రావొద్దని, రైల్వే స్టేషన్లకు వెళ్లి తమను ఇంటికి పంపే ఏర్పాట్లు చేయమని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని సూచించారు. ప్రభుత్వం పేదలందరికి రక్షణ కల్పించాలని, ఆహారం అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కూడా తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేదల సంక్షేమం గురించి ఆలోచన చేయాలని సూచించారు. కరోనా కష్టకాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు పక్కన పెట్టి పేదలకు సహాయాన్ని అందించాలని కోరారు.

ఒక్కసారిగా మారిన వాతావరణం

నగరంలో బీభత్సం సృష్టించిన గాలివాన

పలుచోట్ల కూలిన చెట్లు..విద్యుత్ అంతరాయం

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): ఎండ వేడిమితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరవాసులకు కాస్త ఉపశమనం లభించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా భాగ్యనగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. హైదరాబాద్‌లో ఈదురుగాలులు, ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మాదాపూర్, ఎస్సార్‌నగర్, పంజాగుట్ట, నారాయణగూడ, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో కూడా వాన పడింది. వర్షం కురిసిన చోట లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోంది. ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాల మధ్య వాయుగుండం ఏర్పడింది. ఒడిశాలోని పారాదీప్‌కు 1100కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. మరో 12 గంటల్లో వాయుగుండం కాస్త తుఫానుగా మారే అవకాశం ఉంది. అయితే మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ మహానగరం అతలాకుతలమైంది. అరగంట పాటు వాన దంచికొట్టింది. భారీ ఈదురుగాలులతో వర్షం కురియడంతో.. పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే గాలి వాన బీభత్సం సృష్టించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి. పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరాకు అంతరాయం కలిగింది. భారీ వర్షం కారణంగా జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. రోడ్లపై విరిగిపడ్డ చెట్లను తొలగిస్తున్నారు. వర్షపు నీరు ఎక్కడా కూడా నిలవకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా క్యుములో నింబస్ మేఘాల ఏర్పడి అకాల వర్షాలు కురిసినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.మరో వైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఈ వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారడంతో.. వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఒడిశాలోని పారాదీప్‌కు 1100కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. మరో 12 గంటల్లో వాయుగుండం కాస్త తుఫానుగా మారే అవకాశం ఉంది. దీంతో రానున్న 24గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆది, సోమవారాల్లో ఒక మోస్తరు వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

కేసీఆర్ ఉన్నంత కాలం నీటిదోపిడీ సాగదు

తెలంగాణ ఉద్యమ ట్యాగే నీళ్ల పోరాటం

మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ ఉండగా కృష్ణ నుంచి చుక్క నీటిని కూడా అక్రమంగా తరలించలేరని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. నీళ్లు,నిధుల కోసం పోరాటం చేసి తెలంగాణ సాధించిన సిఎం కెసిఆర్ రాష్టర్ ప్రయోజనాలవిషయంలో రాజీపడబోరని అన్నారు.

శనివారం గుత్తా మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకనే కృష్ణానది కింద ప్రాజక్టుల పనులు జరుగుతున్నాయని తెలిపారు. హంద్రీనీవా ప్రాజక్టుకు నీరు వెళ్ళినప్పుడు డీకే అరుణ హారతులు పట్టిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జీవో నంబర్ 203తో కృష్ణా ఆయుకట్టు ఎడారిలా మారుతోందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ఏపీ, రాయలసీమ వాళ్ళే ముఖ్యమంత్రులుగా ఉండటం వలనే తెలంగాణకు నష్టం కలిగిందని విమర్శించారు.

పోతిరెడ్డిపాడును ప్రస్తుత నల్లగొండ, భువనగిరి ఎంపీలు అప్పట్లో సమర్థించారని గుర్తుచేశారు. కాంట్రాక్టుల కోసం పులిచింతల, పోతిరెడ్డిపాడును సమర్థించిన భువనగిరి ఎంపీ గుండెలపై చేతులు వేసుకుని ఆలోచించాలని గుత్తా అన్నారు. పోతిరెడ్డిపాడును ఆపే బాధ్యత బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌పై కూడా ఉందని తెలిపారు. ఏపీ విభజన చట్టానికి వ్యతిరేకంగా జగన్ వ్యహరిస్తున్నారని మండిపడ్డారు. నీళ్ళు నిధులు నియామకాలపై 14ఏళ్ళ పాటు ఉద్యమాన్ని నడిపిన ఘనత కేసీఆర్‌దే అని చెప్పుకొచ్చారు. 80వేల క్యూసెక్కుల నీటిని తీసుకెళ్ళాలనుకోవటం జగన్ దురాశే అని వ్యాఖ్యానించారు. జీవో 203ను ఏపీ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

పోతిరెడ్డిపాడు జీవోపై స్పందించిన కేంద్రం

వెంటనే అపెక్స్ కమిటీ మీట్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు

లేఖ రాసిన కేంద్రమంత్రి షెకావత్

వివరాలు వెల్లడించిన ఎంపి బండి సంజయ్

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పదమైన పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంపు వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ అంశాన్ని చర్చించేందుకు త్వరలో అపెక్స్ కమిటీ భేటీ నిర్వహించాలని కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డును ఆదేశించారు. ఈ మేరకు ఆయన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌కు రాసిన లేఖలో ధృవీకరించారు.

పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన జీవో నంబర్ 203పై తెలంగాణ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా బీజేపీ నేతలు శనివారం నల్లజెండాలను ఎగురవేసి నిరసన తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి 11గంటల మధ్య తమ తమ ఇళ్ళపై నల్ల జెండాలు ఎగురవేయాలని బీజేపీ శ్రేణులకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో తన ఇంటిపై నల్ల జెండా ఎగరేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మొబైల్ యాప్ ద్వారా మీడియాతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 203 కారణంగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు లేఖ రాసామని తెలిపారు. దానికి ఆయన స్పందించారని సంజయ్ వివరించారు. తక్షణమే అపెక్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కృష్ణాబోర్డును కేంద్ర మంత్రి షెకావత్ ఆదేశించారని తెలిపారు. ఇది తెలంగాణ బీజేపీ శాఖ చేసిన ప్రయత్నానికి ఫలితంగా భావిస్తున్నామని సంజయ్ అన్నారు. మొత్తంగా ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 203 జీవోపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని బండి సంజయ్ స్వయంగా వెల్లడించారు. పోతిరెడ్డిపాడు నీటి సామర్థ్యం పెంపు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసేలా కుట్రలు పన్నుతోందన్నారు. దీన్ని భారతీయ జనతాపార్టీ తెలంగాణ శాఖ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తే సహించేది లేదని బండి సంజయ్ తెలిపారు.

సంగారెడ్డిలో రెండు కరోనా పాజిటివ్ కేసులు

సంగారెడ్డి,మే16(నేటినిజం ప్రతినిది): సంగారెడ్డి జిల్లాలో కొత్తగా మరో రెండు కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. పఠాన్‌చెరు మండలం ఇంద్రేశంలో ఒకే కుటుంబంలోని ఇద్దరికి కరోన పాజిటివ్ అని తేలింది. జ్వరం, గొంతు నొప్పితో పఠాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి ముగ్గురు కుటుంబ సభ్యులు వచ్చారు. వారిలో తండ్రీకొడుకులకు.. పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వారిద్దరినీ వైద్యులు గాంధీకి తరలించారు. తల్లికి నెగటివ్ రావడంతో పఠాన్‌చెరు క్వారంటైన్ సెంటర్‌కు పంపించారు. ప్రైమరీ కాంటాక్ట్స్ అయిన వారిని అధికారులు లిస్ట్ అవుట్ చేస్తున్నారు. కరోనా పాజిటివ్ వచ్చిన వ్యక్తి పఠాన్‌

నేటినిజం
ఆదివారం 17-5-2020

మహిళా సాధికారత..?

మన సమాజంలో ఎన్నో అసమానతలు. ఇది మహిళారంగానికీ వర్తిస్తోంది. లింగ వివక్ష కారణంతో ఆమె ఛీత్కారాలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. పనిచేసేచోట, ఉద్యోగ వ్యవస్థలో ఇది మామూలుగా జరుగుతున్నదే. ఇక బహిరంగ ప్రదేశాల్లో ఈ వివక్షపై ఎన్నో సంఘటనలు, అత్యాచారాలు, అవమానాలు.. చివరికి హత్యాచారాలు ఎక్కడోచోట ఉండటం మనం ప్రసార మాధ్యమాల్లో, పత్రికల్లో వింటూనే వున్నాం.. కంటూనే ఉన్నాం.

వాస్తవానికి ఇవి రూపుమాపేలా వ్యవస్థీకృత మార్పులు రావాల్సి ఉంది. పదునైన చట్టాలు అమలుతోపాటు మనుషుల ఆలోచనల్లో, ప్రవర్తనల్లో, అడుగుజాడల్లో మార్పురావాలని అనుకోవడం అభిలషణీయం. లక్ష్యసాధనలో మహిళలు ముందుంటున్నారని అంతర్జాతీయ నివేదికలు సైతం స్పష్టం చేస్తున్నాయి. మహిళల్లో అంతర్లీనమైన సృజనాత్మకతను వెలికితీసే చర్యలకు ఉపక్రమించాల్సి ఉంది. ఈ దిశగానే ప్రభుత్వాలు, పాలకులు చొరవ చూపినప్పుడే ఫలవంతవౌతుంది. ఉదాహరణకు మహిళలను ప్రోత్సహించడానికి ప్రత్యేక పారిశ్రామిక విధానాన్ని రూపొందించాల్సి ఉంది. పథకాలెన్ని ఉన్నా, ఫలితాల సాధనకు లోతైన విశ్లేషణ, పరిశోధన జరిగినప్పుడే అర్థవంతవౌతుంది. సమకాలీన సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో గృహహింస సింహభాగం ఆక్రమిస్తోంది. రోజూ పత్రికల్లో, టీవీల్లో ఎక్కడోచోట ఈ దుష్కృత్యాలపై వార్తలు వస్తూనే ఉన్నాయి. లింగ వివక్ష, ఆర్థిక అసమానతలుసహా అనేక అంశాలు ముడిపడి ఉన్నందున ఈ తీవ్ర సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాలన్నది ఆ సంఘాల ఆకాంక్ష తొలుత ఈ గృహహింసపై కుటుంబపరంగానే ఆదిలోనే చరమగీతం పలకాలని మహిళా నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్రం, కేంద్రం స్థాయిలో ఈ తరహా సమస్యలపై దృష్టిపెట్టాలన్నది పలువురి ఆలోచనగా ఉంది. పోరాటం సలిపే మహిళలు, ఔత్సాహికులతో చర్చావేదికలను ఏర్పాటుచేసేలా కృషిజరగాలి. అప్పుడే గృహహింస కట్టడికి కొంతైనా అవకాశమేర్పడుతుంది.

సమాజ సహకారం మహిళాభ్యున్నతికి సోపానంలాంటిది. మన చట్టసభల్లో పురుషులకు దీటుగా ప్రాతినిధ్యం కొరవడటం ప్రతిబంధకవౌతోంది. వారి భాగస్వామ్యం, వాయిస్ పెరిగితేనే ఫలవంత చర్చకు దారితీస్తుంది. మహిళలకు రాజకీయాధికారం వస్తే సమాజం ఆర్థికంగా, విద్యాపరంగా మరింత ఎదుగుతుంది. చట్టసభల్లో ప్రతిచోటా వారికున్న రిజర్వేషన్లు పెంపుదల, ఆచరణాత్మక చూపటం పాలకులు, ప్రభుత్వాల సంకల్పమైతే మహిళాభ్యుదయం ద్విగుణీకృతవౌతుంది. అలాగే ఆర్థికంగా సమాన వాటాను దక్కించుకునేందుకు మహిళాలోకం ప్రయత్నించాలి. వీటన్నింటికితోడు మహిళలు వారికున్న హక్కులపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాల్సి ఉంది. చట్టాలపరంగా చూస్తే ఇటీవల నిర్భయ, దిశ చట్టాల అమలు ఇకనైనా పదునెక్కాలని మహిళామణులు గట్టిగా నినదించటం, సమాజంలోని విజ్ఞులందరూ నిర్భయ, దిశ ఉదంతాలను ముక్తకంఠంతో ఖండించడం ప్రత్యేకించదగ్గ పరిణామం. ఇప్పుడే వెలుగులోకి వచ్చిన దిశ చట్టం అమలుపై పలువురు ఎదురుచూడటాన్ని గమనిస్తూనే ఉన్నాం. ఈ చట్టాలతోపాటు అసలు మహిళలపై జరిగే అకృత్యాలు, నేరాలపై ఉన్న చట్టాలు, సెక్షన్లపై ఇప్పుడిప్పుడే పత్రికలు, ప్రసారమాధ్యమాల ద్వారా ఎంతో తెలుసుకోగలుగుతున్నారు. అవసరమైనచోట, అవసరమైన సందర్భంలో తమ శక్తియుక్తులను మహిళలు ప్రదర్శించాలి. తమ గౌరవాన్ని కాపాడుకోవడంతోపాటు తెగింపుప్రదర్శన ఎల్లప్పుడూ వారిని కంటికి రెప్పలా కాపాడుతుంది. సమాజంలో ఎదురవుతున్న అకృత్యాలు, ఆగడాలను ధైర్యంగా మహిళలు ఎదుర్కొనటాన్ని మనం చూడగలుగుతున్నాం. అయితే ఇవి ఇంకా ఇంకా పెరగాల్సి ఉంది. స్వీయ రక్షణతోపాటు మహిళలు తమకిష్టమైన విద్య, పరిశోధన ఇత్యాది రంగాల్లో రాణించి మేధోశక్తిని చాటాలన్నది అందరి మాట.

కరోనా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

కరీంనగర్,మే16(నేటినిజం ప్రతినిది): మహమ్మారి కరోనా వైరస్ నిర్మూలనకు ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. పీఆర్టీయు ఆధ్వర్యంలో సర్వీసు పర్సన్లకు నిత్యావసర సరకులను అందజేశారు. పీఆర్టీయు జిల్లా అధ్యక్షుడు ఆదర్శన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి తిరుపతిరెడ్డి, జాలి మహేందర్‌రెడ్డి, శ్రీధర్, నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య కార్మికులందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని నగర మేయర్ వై.సునీల్‌రావు కోరారు. గంగాధరలో పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 34,35,36 డివిజన్ల పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 రోజులుగా కరోనా వైరస్ ప్రభావం ఉన్న సమయంలో కార్మికులు కష్టపడి పని చేశారన్నారు. ఏ ప్రాంతంలో అంటే ఆ ప్రాంతంలో విధులు నిర్వహించారని, అలాంటి కార్మికుల ఆరోగ్యాలను రక్షించడం కూడా నగరపాలక బాధ్యత అన్నారు.

మళ్లీ భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదాలు

-అమ్మకాలు ప్రారంభించిన టిటిడి

తిరుపతి,మే16(ఆర్ఎన్ఎ): శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు శనివారం ఉదయం ప్రారంభమయ్యాయి. లాక్‌డౌన్‌తో ఆలయంమూసేసిన తరవాత ఇప్పుడు మళ్లీ ప్రసాద అమ్మకాలు మొదలు పెట్టారు. టీటీడీ ప్రధాన పరిపాలన భవనం వద్ద దాదాపు 55 రోజుల తర్వాత శ్రీవారి లడ్డూలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో శ్రీవారి లడ్డూ కోసం భారీగా భక్తులు తరలివచ్చారు. కరోనా వ్యాప్తి కారణంగా భక్తులకు గత 55 రోజులుగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని నిలిపివేశారు. దర్శనాన్ని నిలిపివేసినప్పటికీ ఆలయంలో స్వామి వారి నిత్య కైంకర్యాలను అర్చకులు నిర్వహిస్తూనే ఉన్నారు. మరికొద్ది రోజుల్లో భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కరోనా విజృంభణ నేపథ్యంలో విధించిన లాక్‌డౌన్ కారణంగా నిలిచిపోయిన తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు ఉదయం నుంచి మళ్లీ ప్రారంభమయ్యాయి. తిరుపతిలోని ప్రధాన పరిపాలన భవనం వద్ద వీటిని అమ్ముతున్నారు. లాక్‌డౌన్ వల్ల నిలిచిపోయిన శ్రీవారి లడ్డూలను మళ్లీ భక్తులు పొందే అవకాశం లభించింది. లడ్డూ విక్రయాలు ప్రారంభమయ్యాయని తెలుసుకున్న భక్తులు వాటి కోసం భారీగా తరలిరావడం గమనార్హం. కరోనా విజృంభణతో శ్రీవారి దర్శనాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. స్వామి వారి నిత్య కైంకర్యాలను మాత్రం అర్చకులు నిర్వహిస్తున్నారు. సామాజిక దూరం నిబంధనలను పాటిస్తూ పరిమిత సంఖ్యలో త్వరలో భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పించాలని ఆలయ అధికారులు భావిస్తున్నారు.

మామిడి కూలీలపై తేనెటీగల దాడి

విజయవాడ,మే16(ఆర్ఎన్ఎ): కృష్ణా జిల్లాలోని మైలవరం మండలం పొందుగల శివారులో కూలీలపై తేనెటీగలు దాడి చేశాయి. మామిడి తోటల్లో 40మంది కూలీలు కోతకు వెళ్లారు. ఈ క్రమంలో ఓ యువకుడు పెద్ద తెర తేనెటీగలు గమనించక తేనె తొట్టెను కదిలించాడు. దీంతో కూలీలపై తేనెటీగలు ఒక్కసారిగా దాడికి తెగబడ్డాయి. కూలీలు వెంటనే అక్కడి నుంచి పరుగులు తీశారు. కాగా తేనెటీగల దాడిలో నలుగురు కూలీలకు తీవ్ర గాయాలవడంతో వారిని మైలవరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ భూముల అమ్మకాలపై టిడిపి నిరసన

-బిల్డ్ ఎపి పేరుతో దోపిడీకి దిగారని నేతల విమర్శలు

గుంటూరు,మే16(ఆర్ఎన్ఎ): బిల్డ్ ఏపీ కోసం ప్రభుత్వ భూముల అమ్మకాలను నిరసిస్తూ టీడీపీ ఆందోళన చేపట్టింది. వివిధ ప్రాంతాల్లో పార్టీ నేతలు ఆందోళనకు దిగారు. గుంటూరు పశ్చిమ ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ వద్ద నిరసన ప్రదర్శనలు చేశారు. ప్రభుత్వ భూముల అమ్మకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించారు. దళితుల ఎస్సైన్డ్ భూములను నామమాత్రపు ధర చెల్లించి ప్రభుత్వం బలవంతంగా లాక్కుందని టీడీపీ నేత,మాజీమంత్రి జవహర్ మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో లిడ్ క్యాప్ లెదర్ ఇండస్ట్రీకి 751.91 ఎకరాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఇవాళ జగన్ ప్రభుత్వం లిడ్ క్యాప్ భూములను అన్యాక్రాంతం చేయాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. దుర్గి మండలంలోని నడిగొప్పులలో దళితులకు చెందిన 75 ఎకరాలను లే అవుట్ వేసి ఆక్రమించారని ఆరోపించారు. భూ కుంభకోణాలకు జగన్ ప్రభుత్వం తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ మడ అడవులను ఆక్రమించి..పేదలకు భూములు ఇవ్వాలని చూడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఏపీ వ్యాప్తంగా వైసీపీ నేతలు దోపిడీ చేస్తున్నారని టీడీపీ నేత చినరాజప్ప ఆరోపించారు.ఇళ్ల నిర్మాణానికి పనికిరాని భూములను అధిక రేటుకు కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇళ్ల నిర్మాణానికి ఆవ భూములు పనికిరావని అధికారులు చెప్పారని తెలిపారు. ఇళ్ల స్థలాల పేరుతో వైసీపీ నేతలు దోచుకుంటున్నారని చినరాజప్ప తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆవ భూముల్లో రూ.400 కోట్ల దోపిడీ జరిగిందని టీడీపీ నేత నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ముంపు ప్రాంతాలైన ఆవ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఎకరం 7లక్షలు కూడా విలువ చేయని భూములకు రూ.45 లక్షల వరకు ఇచ్చి దోపిడీ చేశారని ఆయన విమర్శించారు. దోపిడీకి పాల్పడిన వైసీపీ నేతలపై క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని.. ఇళ్ల స్థలాల కోసం ముంపు భూముల సేకరణను వెంటనే రద్దు చేయాలని నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు.

పుచ్చకాయల లారీల్లో మద్యం తరలింపు

దాచేపల్లి వద్ద పట్టుకున్న పోలీసులు

గుంటూరు,మే16(ఆర్ఎన్ఎ): తెలంగాణ నుంచి ఆంధ్రాకు అక్రమంగా మద్యం తరలిస్తున్న మూడు వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. దాచేపల్లి మండలం పొందుగుల చెక్‌పోస్టు వద్ద గురజాల సీఐ ఉమేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పుచ్చకాయలు తరలిస్తున్న వ్యాన్‌లో అడుగున మద్యం సీసాలను పోలీసులు గుర్తించారు. మొత్తం మూడు వాహనాల్లో రూ.5లక్షలు విలువైన 2630 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు కృష్ణా పరివాహక ప్రాంతం నుంచి మద్యం తరలిస్తున్న వారిపై నిఘా ఏర్పాటు చేశామని, అక్రమంగా మద్యం తీసుకువస్తే కఠిన చర్యలు తప్పవని గుంటూరు అడిషనల్ ఎస్పీ హెచ్చరించారు.

అక్కాపురం సర్జిపూల్‌కు చేరుకున్న గోదావరి

సిద్దిపేట,మే16(ఆర్ఎన్ఎ):గజ్వేల్ మండలం అక్కారం సర్జిపూల్‌లో గోదావరి నీళ్లను అధికారులు నింపారు. కొడకండ్ల వద్ద మల్లన్నసాగర్ నుండి కొండపోచమ్మకు రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన కాలువ గేట్లను ఎత్తడంతో అక్కారం వైపు నీళ్లు పరుగులు తీశాయి. ఇప్పటికే అక్కారం పంప్‌హౌజ్‌లోని ఒకటవ నెంబర్ మోటర్‌ను వెట్న్ నిర్వహించడంతో సర్జిపూల్‌కు కొంత మేరకు గోదావరి జలాలను శుక్రవారం సాయంత్రం నింపి వివిధ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దీంతో పరిసర గ్రామాల రైతులు, ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కాళేశ్వరం ఎస్ఈ వేణు, ప్రభుత్వ సలహాదారి పెంటారెడ్డి, నీటి విడుదలకు స్విచ్ ఆన్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్మాణ సంస్థ ప్రతినిధి బ్రహ్మయ్య, ఈఈ బద్రినారాయణ, డీఈ జితెందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధితోనే దేశ పురోగతి

హైదరాబాద్, మే 16:వ్యవసాయరంగ అభివృద్ధితోనే భారతదేశం పురోగమిస్తుందన్నది పాలకులు గుర్తించాలి. రైతులను రారాజులుగా చేస్తేనే దేశ ఆర్థికవ్యవస్థ గాడిలో పడుతుంది. వ్యవసాయాన్ని ,అనుబంధ రంగాలను అభివృద్ధి చేసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. భారతదేశం ప్రధానంగా వ్యవసాయక దేశం. దీనిని గుర్తించి వ్యవసాయానికి పెద్దపీట వేయాలి. రైతులు వ్యవసాయాం మానేస్తే మనగతేంటన్నది పాలకులు ఊహించుకోవాలి. అందుకే తెలంగాణ, ఆంధ్రా సిఎంలు రైతులకు దన్నుగా నిలుస్తున్నారు. తెలంగాణలో రైతులకు పెట్టుబడి సాయంతో పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. అలాగే రైతులకు జీవిత బీమా చేయిస్తున్నారు. ప్రాజెక్టుల ద్వారా నీటిని అందిస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లకు పెద్దపీట వేస్తున్నారు. దీంతో గతంలో ఎప్పుడూ లేనంతగా తెలం గాణలో ధాన్యం దిగుబడులు పెరిగాయి. వారిని రాజులు చేయడమే తమ లక్ష్యమని ప్రకటించిన సిఎం కెసిఆర్ ఆ దిశగానే సాగుతున్నారు. అలాగే ఎపిలో కూడా రైతుభరోసా కార్యక్రమం చేపట్టడం ముదావహం. దీంతో రైతులకు ఆపన్నహస్తం దక్కినట్లు అయ్యింది. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు కారణంగా రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తుంది. సకాలంలో రైతులకు సలహాలు ఇచ్చే వ్యవస్థ ఇంతవరకు లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇదో సంస్కరణగానే చూడాలి. అయితే దేశవ్యాప్తంగా ఈ మార్పు రావాలి. రైతులు పండించిన పంటలకు వారే ధరలు నిర్ణయించి అమ్ముకునే పరిస్థితి రావాలి. అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు భారీగా ప్రోత్సాహకాలు ఇచ్చి, పంట ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ సౌకర్యం కల్పించాలి. అప్పుడే మన వ్యవసాయానికి గిట్టుబాబు కాగలదు. లాక్‌డౌన్నేపథ్యంలో కేంద్రం ప్రకటించిన పలు పథకాలు రానున్న ర ఓజుల్లో వ్యవసాయానికి ఊతం ఇచ్చేలా ఉన్నాయి. వ్యవసాయం,ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటు, పాడి, మత్స్య పరిశ్రమలకు పెద్దపీట వేయబోతున్న తీరు మార్పుకు చిహ్నంగా చూడాలి. మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.లక్ష కోట్లు కేటాయిస్తున్నామని ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ...వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, రైతుల ఉత్పత్తి సంఘాలు, వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు ఈ నిధితో ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన రూ.20 లక్షల కోట్లతో కూడిన ఆత్మ నిర్భర్ భారత్ ప్యాకేజీకి సంబంధించి మూడో విడుతలో ప్రధానంగా వ్యవసాయం,పాడి, మత్స్య పరిశ్రమలకు పెద్దపీట వేవారు. వ్యవసాయం, డెయిరీ, ఫుడ్ ప్రాసెసింగ్, మత్స్యశాఖ, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టారు. రైతులకు మెరుగైన ధరల ప్రయోజనం చేకూర్చేలా నిత్యావసరాల చట్టాన్ని సవరిస్తామన్నారు. పెట్టుబడు లను ఆకర్షించడం,వ్యవసాయ రంగాన్ని పోటీగా మార్చడం, మెరుగైన ధరల ప్రయోజనం కల్పించడం వంటి లక్ష్యాలను ప్రకటించారు. వంట నూనెలు, నూనె గింజలు, పప్పులు, ఉల్లిపాయలు, బంగాళదుంపలను చట్టం బయటకు తీసుకొస్తున్నట్లు చెప్పడం మంచి పరిణామం. ఆహార శుద్ధి విభాగంలోని పరిశ్రమలకు సరకు నిల్వ పరిమితి నుంచి మినహాయింపులు ఇస్తామని, ఈమేరకు నిత్యవసరాల చట్టానికి సవరణలు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఇకపోతే ప్రధానమైనది మార్కెటింగ్ సదుపాయం. ఇంతకాలం రైతులు ఎక్కడపడితే అక్కడ ధాన్యం లేదా ఉత్పత్తులను అమ్ముకునే వెసలుబాటు లేదు. అయితే తాజాగా తీసుకున్న నిర్ణయంతో రైతులకు మార్కెటింగ్ ఎంపిక ఇచ్చేందుకు వ్యవసాయ మార్కెటింగ్ సంస్కరణలు చేపడుతున్నామని, అందుకోసం చట్టం తీసుకొస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. అంతర్ రాష్ట్రాల మధ్య వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, అమ్మకాలపై పరిమితులను తొలగిస్తామని చేసిన ప్రకటన వారికి ఊరట కలిగించేదే. దీని కోసం జాతీయ స్థాయిలో చట్టం తీసుకొస్తామని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాల్లో లైసెన్స్ రాజ్‌కు అడ్డుకట్ట వేస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడ మంచిధర వస్తే అక్కడే తమ పంటలు అమ్ముకోవచ్చన్న హామీ ఇచ్చారు. వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలకు సంబంధించి ఈ-ట్రేడ్ విధానం బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రతి సీజన్‌కు ముందే ఏ పంట ఎంతకు కొంటారో చెప్పేలా చట్టపరమైన ఏర్పాటు చేస్తామన్నారు. నిజంగా ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నా అమల్లో కృషి జరగాలి. ఎందుకంటే ఈ-నామ్ ప్రవేశ పెట్టిన తరవాత ఇప్పటి వరకు దానితో ఎక్కడా లాభం జరిగినట్లు దాఖలాలు కానరాలేదు. సరికదా దళారులు కుమ్మక్కయి ఈనామ్‌కు గండిపెట్టారు. ఇకపోతే దేశ వ్యాప్తంగా స్థానిక ఆహార ఉత్పత్తుల ఆధారంగా క్లస్టర్‌లను ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర మంత్రి సీతారామన్ తెలిపారు. మహిళల కేంద్రంగా ఈ కేటాయింపుల వినియోగం ఉంటుందని, దేశ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల సూక్ష్మ, చిన్న సంస్థలకు దీంతో ప్రయోజనం కలుగు తుందని తెలిపారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.20 వేల కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు. శీతల గోదాములు, మార్కెట్ల కోసం రూ.9 వేల కోట్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడు పసుపు,మిర్చి వంటి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అమ్ముకునే అవకాశాలు రావడం లేదు.ఈ దశలో కోల్డ్ స్టోరేజీల అవసరాన్ని గుర్తించారు. అదే సమయంలో పసుపుబోర్డు ఏర్పాటు చేయాలన్న తెలంగాణ డిమాండ్‌కు పెద్దగా స్పందించలేదు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, అమ్మకాలకు తోడ్పాటు నందించడం వంటి సమస్యలు నిరంతరాయంగా ఉన్నాయి. వీటిని అధిగమించే విధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి. రైతులకు వ్యవసాయంపై మక్కువ కలిగేలా చేయాలి. అప్పుడే ఎన్ని ప్రకటనలు చేసినా లాభం ఉంటుంది. వెంటనే వ్యవసాయ రంగం బలోపేతం చేసి, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే దిశగా అడు గులు పడాలి. అప్పుడే అనుకున్న లక్ష్యం చేరుకోగలం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలో పేతం కావాలంటే ప్రకటించిన రంగాలు పరుగులు పెట్టేలా కార్యాచరణ చేస్తే తప్ప ఫలితాలు రావని కేంద్రప్రభుత్వం గుర్తించాలి.

పాడి,మత్స్య సంపదలకు ప్రోత్సాహం మంచిదే

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా పథకాలు

తేనటీగల పెంపకంతో పెద్ద ఎత్తున ఉపాధి

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): దేశంలో అపారమైన సమజసంపదలు ఉన్నాయి. సమజ వనరులను సరిగా ఉపయోగించకుంటే భారత్‌కు ఆహార సమస్యలు రావు. కూర్చుని తిన్నా తరగని వనరులు ఉన్నాయి. అయితే వీటిని ఉపయోగించుకోవడంలో ఇంతకాలం పెద్దగా ప్రయత్నాలు జరగలేదు. తెలుగు రాష్ట్రాలనే తసీఉకుంటే వ్యవసాయకంగా అనేక అవకాశాలు ఉన్నాయి. అలాగే పాడి, మత్స్య పరిశ్రమలకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ రంగాలను రానున్న ఐదేళ్లలో 70 లక్షల టన్నుల అదనపు మత్స్య ఉత్పత్తి సాధిస్తామని కేంద్రం అంచనా వేస్తున్నది. మౌలిక సదుపాయాలు, సామార్థ్యాల పెంపు ద్వారా ప్రతి ఒక్కరూ స్వావలంబన సాధించాలన్నదే తమ లక్ష్యమని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దేశంలో మత్స్యకార రంగంలో 55 లక్షల మంది ఉపాధి పొందుతున్నారు. వ్యక్తిగత బోట్లు, మత్స్యకారులకు బీమా సదుపాయం కల్పిస్తామని చెప్పడంతో వారికి ఊరటదక్కనుంది. పశు వ్యాధుల నివారణకు టీకా కార్యక్రమం కోసం రూ.13,343 కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. పశువులు, గేదేలు, గొర్రెలు, మేకలు, పందులకు వంద శాతం టీకాలు వేస్తామని, ఇప్పటి వరకు 1.5 కోట్ల ఆవులు, గేదేలకు ట్యాగ్ చేసి టీకాలు వేసినట్లు తెలిపారు. అలాగే పశు సంవర్ధక మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. పాడి పరిశ్రమ రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించే స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తామని కూడా చెప్పారు. పాడి ప్రాసెసింగ్, పశువుల మేతలో ప్రైవేట్ పెట్టుబడులకు మద్దతు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వచ్చే రెండేళ్లలో పది లక్షల హెక్టార్లలో ఔషధ పంటల సాగుకు రూ.4 వేల కోట్లు కేటాయించడం దేశీయ వైద్యానికి తోడ్పాటును ఇచ్చేదిగా ఉంది. దీంతో వీటిని సాగుచేసే రైతులకు రూ.5 వేల కోట్ల వరకు ఆదాయం వస్తుందని అంచనా. నేషనల్ మెడిసినల్ ఎ÷-లాంట్స్ బోర్డు (ఎన్ఎంపిబి) ఆధ్వర్యంలో 2.25 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఔషధ పంటల సాగుకు ప్రోత్సాహిస్తామ న్నారు. ఔషధ పంటల సాగుకు ప్రాంతీయ మండీలు నెట్‌వర్క్ ఏర్పాటు చేస్తామన్నారు. గంగా నది ఒడ్డున ఔషధ మొక్కల కారిడార్ అభివృద్ధి కోసం 800 హెక్టార్లను ఎన్ఎంపిబి తీసుకొస్తుందని తెలిపారు. తేనేటీగల సంరక్షణకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తేనే టీగల పెంపకం వ్యవసాయ ఆధారిత కార్యాచరణ ఆదాయమని గుర్తించడం ముదావహం. దీని కోసం ప్రభుత్వం పథకం అమలు చేయాలనుకోవడం మంచి నిర్ణయం. తేనే టీగల పెంపకం అభివృద్ధి కేంద్రాలు, సేకరణ, మార్కెటింగ్, నిల్వ కేంద్రాలు, పోస్ట్ హార్వెస్ట్ తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా నిరుద్యోగు లకు అవకాశాలు దక్కుతాయి. తేనే కోసం గుర్తించిన వ్యవస్థను అభివృద్ధి చేయడం, మహిళల సామర్థ్యం పెంచడం, నాణ్యమైన న్యూక్లియస్ స్టాక్, తేనేటీగ పెంపకందారుల అభివృద్ధికి ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహిస్తుందని చేసిన ప్రకటన కుటరీ పరిశ్రమగా ఇది అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. నాణ్యమైన తేనే వినియో గదార ులకు ఆదాయం రూ.2 లక్షలకు పెరుగుతుందని అంచనా. ఇకపోతే వ్యవసాయ ఉత్పత్తుల సరఫరా వ్యవస్థకు రూ.500 కోట్లు కేటాయిస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారు. కూరగాయలు, ఉల్లిపాయలు, పండ్ల సరఫరాకు ఆపరేషన్ గ్రీన్ తీసుకొ స్తామని చెప్పారు. రవాణ ఖర్చుల్లో 50 శాతం, శీతల గోదాముల రుసుముల్లో 50 శాతం రాయితీ ఇస్తామన్నారు. ఆరు నెలల పాటు ఈ రాయితీ వర్తిస్తుందని చెప్పారు. ఆర్థికమంత్రి ప్రకటించిన పథకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని, రైతుల ఆదాయ పెంపునకు ఉపకరిస్తాయని ప్రధాని మోదీ కూడా పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు ఉపకరించే సంస్కరణలను స్వాగతిస్తున్నానన్నారు. ఆర్థిక మంత్రి ప్రకటించిన అంశాలు రైతులకు ప్రయోజనం చేకూరుసాయని బీజేపీ ప్రశంసించింది. నిత్యావసర వస్తువుల చట్టానికి సవరణ చేయాలన్న ప్రతిపాదన సహా వ్యవసాయ సంస్కరణలన్నీ భవిష్యత్తులో గొప్ప ప్రభావం చూపుతాయని ఆ పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు.

సామాన్య జీవులకు భరోసా ఏదీ

ప్యాకేజీల్లో కానరాని పేదలు ఎందరో

నిరంతర శ్రామికులను విస్మరిస్తే గడిచేదెలా?

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ కారణంగా ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయి భోరుమంటున్న వారి భవితకు భరోసా ఇచ్చే అంశాలు ప్రధాని మోదీ ప్రసంగంలో గానీ, నిర్మలా సీతారామన్నేటియింపపుల్లో కాని ఎక్కడా స్పష్టంగా కానరావడం లేదు. దీంతో ఆయా రంగాలు తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఎవరి చేతుల్లో ఉందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వస్తువులకు, సేవలకు డిమాండ్ పెరగడం ద్వారానే ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ జరుగుతుంది. ఈ పక్రియ వేగంగా జరగాలంటే ప్రభుత్వ పథకాల్లో మొదటి లబ్ధిదారులుగా సామాన్యులు ఉండాలి. వారి చేతికి నేరుగా నగదు అందాలి. అప్పుడే వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది. దేశీయ మార్కెట్ వర్ధిల్లుతుంది. అది ఉత్పత్తులు పెరగడానికి, ఉద్యోగాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థ పటిష్టానికి వెరసి నిజమైన ప్రజా చైతన్యానికి, స్వావలంబనకు బాటలు వేస్తుంది. వలసకార్మికుల విషాద పాదయాత్రలు ప్రధాని ప్రసంగంలో నామమాత్రపు ప్రస్తావనకు కూడా ఎందుకు నోచుకోలేకపోయాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అట్టహాసంగా ప్రకటించిన 'స్వావలంబ భారత్' ఆచరణ తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాని ప్

వచ్చే చలికాలం అమెరికాకు కష్టమే

కరోనా మరింత విజృంభణ తప్పదని రిక్ బైట్ హెచ్చరిక

వాషింగ్టన్,మే16(ఆర్ఎన్ఎ): అమెరికా తన కరోనా సంసిద్ధతను మెరుగుపర్చుకోకపోతే వచ్చే చలికాలం ఘోరకలి చూడక తప్పదని సర్కారు గుట్టు బయటపెట్టి పదవి పోగొట్టుకున్న రిక్ బైట్ హెచ్చరించారు. గురువారం ఆయన అమెరికా ప్రతినిధుల సభ కమిటీ ముందు హాజరయ్యారు. బయోమెడికల్ అడ్వాన్స్డ్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (బార్డా) డైరెక్టర్‌గా ఉన్న బైట్‌ను అధ్యక్షుడు ట్రంప్ గతనెల తొలగించారు. కరోనా నివారణకు ప్రభుత్వం తగినంతగా పని చేయడం లేదని విమర్శించినందుకు గానూ ట్రంప్ తన 'హైర్ అండ్ ్గ÷ర్' విధానంలో భాగంగా తీసిపారేశారు. అమెరికాక సంసిద్ధతలో లోపాల గురించి తెలుసుకునేందుకు ప్రతినిధుల సభ కమిటీ ఆయనను పిలిపించింది. ట్రంప్ తనపై నిప్పులు చెరిగిన కొన్ని గంటల్లోనే బైట్ కమిటీ ముందుకు వచ్చారు. 'మనం అత్యుత్తమ శాస్త్రజ్ఞుల సలహా సంప్రదింపులతో జాగ్రత్తగా ముందుకు అడుగు వేయాలి. మన అవకాశాలు అంతకంతకూ మూసుకుపోతున్నాయి. మన ప్రతిస్పందనను ఇప్పుడు శాస్త్రీయంగా మెరుగుపర్చుకోవడంలో విఫలమైతే మహమ్మారి మరింత దారుణంగా తయారై సుదీర్ఘకాలం కొనసాగుతుందని నా భయం' అని ప్రతినిధుల సభ ఆరోగ్య ఉపసంఘం ముందు వాంగ్మూలం ఇచ్చారు. అమెరికాలో కరోనా 14 లక్షల మందికి సోకింది. 82 వేల మందికిపైగా ఈసరికే మరణించారు. వైద్యులు ధరించే మాస్కులకు తీవ్ర కొరతగా ఉందని వాటిని సరఫరా చేసే కంపెనీ జనవరిలో పంపిన ఈమెయిల్ తాను ఎన్నడూ మరచిపోనని బైట్ పేర్కొన్నారు. 'మనమంతా లోతుగా కూరుకుపోయి ఉన్నాం. ప్రపంచం కూడా అంతే. మనం ఏదో ఒకటి చేయాలి. ఆ సంగతే పైస్థాయి దాకా చేరవేశాను. కానీ సరైన స్పందన రాలేదు' అని చెప్పారు. కరోనా పరీక్షలకు అవసరమైన స్వాబ్ వంటి కనీస అవసరాల విషయంలో అమెరికాకు ఇప్పటికీ ఒక సమగ్ర ప్రణాళిక లేదని బైట్ ఎత్తిచూపారు. కాగా ట్రంప్ బైట్‌ను నిస్పృహకు గురైన అసంతృప్తిపరుడని తిట్టిపోశారు. బైట్ చెప్పినవన్నీ ఎప్పుడో చేసేశామని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం కార్యదర్శి అలెక్స్ అజర్ అన్నారు. మాస్కుల సరఫరాపై సందేహాలు వ్యక్తం చేస్తూ ఈమెయిల్ పంపిన ప్రెస్టీజ్ అమెరిటెక్ కంపెనీ యజమాని మైక్ బోవెన్‌ను కూడా కమిటీ పిలిపించింది.

విద్యుత్ బిల్లులపై విపక్షాల దుష్ప్రచారం

ఎక్కడా శ్లాబులు పెంచలేదు

వరుసగా మూడు నెలల బిల్లులు మాత్రమే వచ్చాయి

మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు,మే16(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ బిల్లులపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని విద్యుత్ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డి ఖండించారు. శ్లాబుల ధరలు ఎక్కడ పెంచలేదని, గతంలో ఏదైతే విద్యుత్ చార్జీలు ఉన్నాయే వాటినే ప్రస్తుతం అమలు పరుస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. శుక్రవారం ట్రాక్టర్ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను శుక్రవరాం మంత్రి బాలినేని తదితరులు పరామర్శించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరినీ ఆదుకుంటామని అన్నారు. ఇదే సందర్భంలో మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లులు ఎక్కువ రావడంతో ప్రస్తుతం ప్రజల్లో అపోహలు నెలకొన్నాయన్నారు. మూడునెలల బిల్లు ఒకేసారి కట్టాల్సి రావడం వల్లే ఎక్కువ బిల్లు వచ్చినట్లు కనిపిస్తోందన్నారు. లాక్‌డౌన్ నేపథ్యంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా జరగడం వల్ల బిల్లులు పెరిగాయని, దీనిపై అధికారులు ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ...మాచవరం మృతుల సంఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే స్పందించి పరమార్శించేందుకు మంత్రులను పంపించి 5లక్షల ఎక్స్ గ్రేషియాను 10 లక్షలకు పెంచారని తెలిపారు. భాదిత కుటుంబాల్లో బీటెక్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగం కల్పించాలని దళిత సంఘాలు కోరాయని, .దీనిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తిమ్మసముద్రంలో చెరువులో పడ్డ బాలున్ని కాపాడబోయి మృతి చెందిన ముగ్గురు మహిళల కుటుంబాలను కూడా ఆదుకుంటాని మంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ బిల్లులపై ప్రతిపక్షం దుష్ప్రచారం

మూడు నెలలుగా బిల్లులు కట్టలేదని తెలియదా

నిజాలు తెలుసుకుని మాట్లాడాలి: బుగ్గన

విజయవాడ,మే16త(ఆర్ఎన్ఎ): విద్యుత్ బిల్లులపై ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్లాబుల ధరలు పెరగకపోయినా.. పెరిగినట్లు అనవసర రాద్దాంతం చేస్తోందని, లాక్ డౌన్‌తో ప్రజలు ఇళ్లల్లోనే ఉండటంవల్ల కరెంట్ వినియోగం పెరిగిందని ఆయన అన్నారు. విద్యుత్ బిల్లులపై రాజకీయం సరికాదని హితవు పలికారు. మంత్రి బుగ్గన శుక్రవారం విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ...'మార్చి, ఏప్రిల్ నెలల్లో బిల్లులు ఇవ్వలేదు. ఇప్పుడు ఇస్తున్న బిల్లులను మూడు నెలల సగటు యూనిట్లు లెక్కేసి ఇస్తున్నట్లు వివరించారు. మూడునెలల బిల్లు ఒకేసారి కట్టాల్సి రావడం వల్లే ఎక్కువ బిల్లు వచ్చినట్లు కనిపిస్తోందన్నారు. గత మూడు నెలలుగా బిల్లులు వసూలు చేయని విసయాన్ని ప్రజలు కూడా గమనించాలన్నారు. ఎల్లో మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు. జూన్ 30 వరకు బిల్లులు చెల్లింపులు ప్రభుత్వం అవకాశం ఇస్తే.. ఓ దినపత్రికలో 15 వరకు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొత్త టారీఫ్ చార్జీలపై ఆ పత్రిక తప్పుడు రిపోర్టింగ్‌తో ప్రజల్ని పక్కదారి పట్టిస్తోందన్నారు. ఏప్రిల్ నెల నుంచి కొత్త టారిఫ్ అమలులోకి వచ్చింది. మార్చి, ఏప్రిల్ నెలలో లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలు ఇళ్లలోనే ఉండటంతో విద్యుత్ బిల్లులు పెరిగాయి. అలాగే సోషల్ మీడియాలో కరెంట్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మీటర్ రీడింగ్ రెండు నెలలు తీయక పోవడంతోనే టారిఫ్ శ్లాబ్ మారడంతో కరెంట్ బిల్లులు పెరిగాయి. టీడీపీ హయాంలో స్టాటిక్ అనే పద్ధతి 2016 నుంచి 2019 వరకు అమలులో గత ప్రభుత్వం తీసుకు వచ్చింది. భారత దేశంలో స్టాటిక్ పద్ధతి వాడటం లేదు. స్టాటిక్ పద్ధతితో ప్రజల్ని గందరగోళం చేస్తున్నారు. ఏపీ ఈఆర్సీ డైనమిక్ పద్ధతి అమలులోకి తీసుకు వచ్చాం. 200 యూనిట్లు లోపు వాడితే దేశంలో తక్కువగా విద్యుత్ ఇస్తోంది. పవర్ పర్చేజ్ బకాయిలు 4900 కోట్లు 2014 లో ఉంటే.. 2019 నాటికి 20వేల కోట్లు బకాయిలుకు చేర్చారని మంత్రి వివరించారు.

ఎపిలో మొదలైన నాలుగోవిడత రేషన్ పంపిణీ

27వ తేదీ వరకు కొనసాగనున్న సరుకుల పంపిణీ

విజయవాడ,మే16(ఆర్ఎన్ఎ): లాక్‌డౌన్ వేళ పేదల ఆకలిని తీర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నాలుగోవిడత రేషన్ పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమైంది. కార్డుదారులకు మనిషికి 5 కిలోల చొప్పున పీడీఎఫ్ బియ్యం, కేజీ శనగలు అందజేసున్నారు. రాష్ట్రంలోని 28,354 రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ జరుగుతోంది. రేషన్ తీసుకునేందుకు దుకాణాల వారీగా టైం స్లాట్ కూపన్లు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,48,05,879 కుటుంబాలు లబ్ది పొందనున్నాయి. రాష్ట్రంలో 1,47,24,017 కుటుంబాలు బియ్యంకార్డులు కలిగి ఉన్నాయి. కొత్తగా 81,862 పేద కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. కార్డుదారులకు బయోమెట్రిక్ తప్పనిసరి చేశారు. పోర్టబిలిటీ ద్వారా ఎక్కడ వుంటే అక్కడే రేషన్ అందజేస్తున్నారు. రేషన్ షాప్ కౌంటర్ల వద్ద డీలర్లు శానిటైజర్లు అందుబాటులో ఉంచారు. నేటి నుంచి 27వ తేదీ వరకు సరుకులను పంపిణీ చేయనున్నారు. తెల్లరేషన్ కార్డుదారులకు ఒక్కో కుటుంబసభ్యుని ఐదు కేజీల ఉచిత బియ్యం, అంత్యోదయ అన్నయోజన కార్డుదారులకు 35 కేజీల ఉచిత బియ్యం పంపిణీ చెస్తున్నారు. అన్నపూర్ణ కార్డుదారులకు పదికిలోల ఉచిత బియ్యం అందజేస్తున్నారు. ప్రతీ కార్డుకూ కిలో శనగపప్పు ఉచితంగా ఇస్తున్నారు. వేలిముద్ర తప్పనిసరి కావటంతో రేషన్ షాపుల వద్ద శానిటైజర్లు ఏర్పాటు చేశారు. సీఎం జగన్ ఆదేశాలతో రేషన్ కార్డు లేని పేదలకు కూడా సరుకులు పంపిణీ చేస్తున్నారు. సబ్సి డీ ధరపై అర కేజీ పంచదార అందజేస్తున్నారు.

కృష్ణా జిల్లాలో 12, 59,936 రేషన్ కార్డు దారులు లబ్ది పొందనున్నారు. ఎక్కడి వాళ్ళు అక్కడే సరుకులు తీసుకొనేలా పోర్టబిలిటీ అవకాశం కల్పించారు. కరోనా కారణంగా కూపన్ల పద్ధతి అమలు చేస్తున్నారు. గ్రామ,వార్డు వలంటీర్ల ద్వారా టైం స్లాట్ కూపన్లను అధికారులు అందజేస్తున్నారు. కూపన్‌లో సూచించిన తేదీలో నిర్ధేశిరచిన సమయానికే లబ్దిదారులు రేషన్‌కి రావాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. లబ్దిదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అధికారులు కోరుతున్నారు. మాస్కులు ధరించి క్యూలైన్‌లో దూరం పాటించాలని అధికారులు లబ్దిదారులకు సూచనలు ఇస్తున్నారు.

ప్యాకేజీల్లో తక్షణ సాయానికి తావేది

లాక్‌డౌన్‌తో రోడ్డున పడ్డవారికి దక్కని ఊరట

కేంద్రం తీరుపై కాంగ్రెస్, లెఫ్ట్ పెదవి విరుపు

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): కేంద్రం ప్రకటిస్తున్న ప్యాకేజీలు తక్షణ ప్రయోజనం కలగించేవిగా లేవన్న విమర్శలు ఉన్నాయి.లాక్‌డౌన్‌తో గత మూడునెలలుగా అనేక వర్గాలు తిండిలే, ఉపాధి దక్కక ఉన్నారని వారికి ఉపశమనం కలిగించేచర్యలు తీసుకోవడం లేదని కాంగ్రెస్ లెఫ్ట్ పార్టీలు మండిపడుతున్నాయి. లాక్‌డౌన్ కారణంగా సర్వం కోల్పోయిన వర్గాలకు తోణ సాయం ఏదీ అందడం లేదన్నారు. ప్రధాని ప్రకటించిన 20లక్షల కోట్ల ప్యాకేజీ బూటకమన్నారు. లాక్‌డౌన్‌తో ఇబ్బందులు పడుతున్న దేశ ప్రజలకు కేంద్ర ఏం చేసిందన్న దానిపై ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో స్పష్టం చేయాలని కాంగ్రెస్,లెఫ్ట్ నేతలు డామాండ్ చేస్తున్‌ఆనరు. వలస కార్మికులు, రైతులు, పేదల కరోనా, లాక్‌డౌన్‌తో పలువిధాలుగా తీవ్రంగా ప్రభావితమైన అన్ని సెక్షన్ల ప్రజలకు ప్రధానంగా వలస కార్మికులు, వీధి వ్యాపారులు, ఇంటి పని కార్మికులు, మత్స్యకారులు, తదితరులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క పైసా కుడా బదిలీ కాలేదని పేర్కొంది. రుణాల కేటాయింపే ప్రధానంగా ఈ ప్యాకేజీ ఉందని అభిప్రాయపడింది. ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ విస్తరణకు సంబంధించి రూ.3,500 కోట్ల కేటాయింపు అనే ఒక్కదాని వలన మాత్రమే ప్రజలకు ప్రత్యక్ష లబ్ది చేకూరుతుందని తెలిపింది. వలు కారణాలు చూపి కోట్లాది రేషన్‌కార్డులను తొలగించడం వలన పేదలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో వలస కార్మికులు 8 కోట్ల మంది మాత్రమే ఉన్నారని ఆర్థిక మంత్రి తప్పుడు అంచనాలు వేస్తున్నారని, ప్రస్తుత అంచనాల ప్రకారం 10 కోట్ల మంది వలస కార్మికులు ఉన్నారని ప్రభుత్వం పేర్కొన్న విషయాన్‌ఇన గుర్తు చేశారు. ఉచిత ఆహార ధాన్యాల కేటాయింపు మొత్తం జనాభాకు చేరవన్న విషయం స్పష్టమౌతుందని పేర్కొన్నారు. ఇకపోతే ఉపాధి కార్మికులకు గతేడాది ఏప్రిల్ నెలలో 27.3 కోట్ల పనిదినాల కల్పన జరగ్గా, ఈ ఏడాది అది 11.1 కోట్లుగా మాత్రమే ఉందని, ఇది ఈ దశాబ్ద కాలంలోనే అత్యల్పమని సిపిఎం తెలిపింది. సొంత గ్రామాలకు చేరుకుంటున్న లక్షలాది వలస కార్మికులను నిరుద్యోగ్యం వెంటాడనుందని పేర్కొంది. తిరిగి వెళ్తున్న కార్మికుల సమస్యలను ఆర్థిక మంత్రి పూర్తిగా నిర్లక్ష్య దృష్టితో చూస్తున్నారని విమర్శించింది. కార్మిక వర్గానికి భద్రత కల్పించేలా వ్యాపార, పారిశ్రామిక సంస్థలకు సులభ రుణ సదుపాయం, కనీసం కార్మికులకు వేతనం చెల్లించేందుకు ప్రత్యక్ష ఆర్థిక సాయం హామీ ఇవ్వకుండా తిరిగి వచ్చిన వారు ఇతర ఉద్యోగాలకు నైపుణ్యం గల వారు అంటూ ప్రకటనలు చేశారని, ఇది కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక మనస్థత్వాన్ని తెలుపుతోందని విమర్శించింది. ప్రధానంగా గిరిజనులతో సమన్వయం చేసుకొని నిధులను ఎలా, ఏ విధంగా ఖర్చు చేయాలనే అంశంపై చర్యలు తీసుకుంటుందని గుర్తు చేసింది. శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్న వలస కార్మికుల ఆహారానికి చెల్లింపులు చేస్తున్నామని కేంద్రం చెప్పుకోవడం అప్పటికే గాయపడిన వారిని మరింత అవమానించినట్లుగా ఉందని పేర్కొంది. దేశం, ప్రజలు కరోనాపై పోరే ప్రధానంగా ఏకదృష్టితో ముందుకు సాగుతూ.. ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలను కాపాడాల్సిన సమయంలో కేంద్ర ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొంది. ధనవంతులను మరింత ధనికులుగా చేసేలా, పేదలకు మరింత కఠిక పేదరికంలోకి చేర్చేలా ఉండే ఆర్థిక సంస్కరణల వంటి తమ సొంత అజెండాను అమలు చేసుకునేందుకు ఈ సంక్షోభం సమయం ఒక అవకాశమని భావిస్తోందని విమర్శించింది. దేశంలో లాక్‌డౌన్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి 14 కోట్ల మంది నిరుద్యోగులుగా మారారని, పట్టణ పేదల్లో దాదాపు 80 శాతం మంది ఉద్యోగాలు కోల్పోయారని పేర్కొంది. ఇటువంటి సమయంలో ఆదాయ పన్ను పరిధిలోకి రాని కుటుంబాలన్నింటికీ నెలకు రూ.7,500 చొప్పున మూడు నెలల పాటు ప్రభుత్వం నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేసింది. దాదాపు మూడింట ఒకొంతు కుటుంబాలు వారం రోజుల కంటే జీవించేందుకు తగిన వనరులు లేవని అంచనా వస్తున్న తరుణంలో కుటుంబంలోని ప్రతి వ్యక్తికి నెలకు 10 కేజీల చొప్పున ఆహార ధాన్యాలు ఇవ్వాలని డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన గోడౌన్లలో మగ్గుతున్న 77 మిలియన్ టన్నుల నిల్వల నుంచి ఆరు నెలల పాటు ఈ విధమైన ఉచిత పంపిణీ చేయాలని పేర్కొంది. లాక్‌డౌన్‌తో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోతున్న సమయంలో రైతులు మనుగడ కొనసాగాలంటే వారికి ఒకే విడతలో రుణమాఫీ చేయాల్సిన అసవరం ఉందని సూచించింది.

మహబూబాబాద్ జిల్లా గూడూరులో రేషన్ కార్డులు లేని గిరిజనులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్,ఎంపి మాలోత్ కవిత

గిరిజనులకు నిత్యావసరాలు పంపిణీ

మహబూబాబాద్,మే16(ఆర్ఎన్ఎ): గూడూరులో రేషన్‌కార్డు లేని గిరిజనులకు మంత్రి సత్యవతి రాథోడ్ నిత్యావసరాలను పంపిణీ చేశారు. లాక్‌డౌన్ నేపథ్యంలో గిరిజన శాఖ ఆధ్వర్యంలోని విద్యాలయాలు మూసివేశారు.

అందులో విద్యార్థులకు కోసం నిలువ చేసిన నిత్యావసర సరుకులను మంత్రి ఆధ్వర్యంలో గిరిజనులకు పంపిణీ చేశారు. లాక్‌డౌన్‌తో దేశవ్యాప్తంగా పేదలు ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్రంలో అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

పోడు భూముల సమస్య పరిష్కరిస్తానని సీఎం హామీ ఇచ్చారని, ఆ సమస్య తప్పకుండా నెరవేరుతుందన్నారు. కరోనా వైరస్ ఇప్పటికిప్పుడే పోయే పరిస్థితి లేదని, అది మనకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, భౌతిక దూరం పాటించాలని సూచించారు. లాక్‌డౌన్‌తో సమస్యలు ఎదుర్కొంటున్న పేదలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

గ్రేటర్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గించేలా లింక్ రోడ్లు

లాక్‌డౌన్ పీరియడ్‌లోనూ వేగంగా నిర్మాణ పనులు

ఫతేనగర్ బ్రిడ్జి పనులు పరిశీలించిన మంత్రి తలసాని

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): గ్రేటర్‌పరిధిలో ట్రాఫికర్‌ద్దీని తగ్గించేందుకు మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు 54 లింక్‌రోడ్లను నిర్మిస్తున్నట్టు పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. లాక్‌డౌన్ పీరియడ్‌లోనూ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. సనత్‌నగర్ నియోజక వర్గం పరిధిలో శుక్రవారం మంత్రి తలసాని, మేయర్ బొంతు రామ్మోహన్‌తో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా బల్కంపేట హిందూ శ్మశాన వాటికలో ఆధునిక వసతులుకల్పించేందుకు 3కోట్ల వ్యయంతో చేపట్టిన పనులను వారు పరిశీలించారు. ఈ నిధులతో వాష్‌రూమ్‌ల నిరర్మాణంతో పాటు ప్రహరీగోడ నిర్మాణం, గ్రీనరీపెంపుదల, వాహనాల రాకపోకలకు అనువుగా రెండు గేట్లు ఏర్పాటు చేస్తున్నారు.

అనంతరం ఫతేనగర్ ఫ్లయ్‌ఓవర్ బ్రిడ్జిని మరో రెండు లేన్లతో వెడల్పు చేసేందుకు, బ్రిడ్జి రెండు వైపుల సర్వీస్‌రోడ్‌లను నిర్మించే పనులు, బ్రిడ్జి విస్తరణ చేపడుతున్నందున రైల్వే ట్రాక్ పక్కన ఉన్న సిగ్నల్స్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మేయర్‌బొంతుం రామ్మోహన్‌తో కలిసి మంత్రి తలసాని మాట్లాడుతూ సనత్‌నగర్‌లో ఫతే నగర్ ఫ్లయ్‌ఓవర్ బ్రిడ్జి చాలా ఇరుకుగా ఉన్నందున మరో రెండు లేన్లతో విస్తరించనున్నట్టుతెలిపారు. సనత్‌నగర్, బాలానగర్, జీడిమెట్ల చౌరస్తా మధ్య వాహనాల రాకపోకలను సులభతరం చేసేందుకు ఫతేనగర్‌ఫ్లయ్ ఓవర్ విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. దీంతో పాటు బాలనగర్‌ఇండస్ట్రియల్‌ఏరియా నుంచి జీడిమెట్ల ఇండస్ట్రియల్‌ఏరియా చౌరస్తా మధ్య 100 అడుగుల నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణంతో పాటు ఆ మార్గంలో రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మించనున్నట్టు తెలిపారు. అనంతరం ఫతేనగర్‌లో ఏర్పాటుచేసిన అన్నపూర్ణ ఉచిత భోజన కేంద్రాన్ని మంత్రి తలసాని, మేయర్‌రామ్మోహన్ పరిశీలించారు. ఈసందర్భంగా పర్యటనలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. హైదరాబాద్ నగరంలోని అన్ని ప్రాంతాల్లను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ ప్రాధాన్యత ఇస్తున్నట్టు నగర మేయర్ బొంతురామ్మోహన్ అన్నారు. శుక్రవారం మూసీ రివర్ ఫ్రంట్ ఛైర్మన్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి ఎల్బీనగర్‌లో జోన్‌లో పర్యటించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఫతుల్లాగూడలో నిర్మిస్తున్న డిఆర్ఎఫ్ శిక్షణ కేంద్రం పనుల ప్రగతిని పరిశీలించారు. నాగోల్ ఆర్‌టిఐ కార్యాలయం నుంచి బండ్లగూడ వరకు, అల్కాపురి నుంచి మన్సూరాబాద్ వరకు ఉన్నరోడ్లను ప్రధాన రోడ్లతో అనుసంధానం చేసి మిస్సింగ్ లింక్‌రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ పర్యటనలో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, ఇవిడిఎం డైరెక్టర్ విశ్వజిత్, జోనల్‌కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అల్పపీడనం

జూన్ 5వరకు కేరళను తాకనున్న నైరుతి

న్యూఢిల్లీ,మే15(ఆర్ఎన్ఎ): కేరళకు నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది నాలుగైదు రోజులు ఆలస్యంగా ప్రవేశించనున్నాయి. జూన్ 5న నైరుతి రుతుపవనాలు కేరళను తాకనున్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి నైరుతి రుతుపవనాలు రావాల్సి ఉండగా, ఈ ఏడాది కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇదిలావుంటే ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాలలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా మధ్యస్థ ట్రోపోస్ఫీయర్ స్థాయిల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది రాగల 12 గంటలలో అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఇది మరింత బలపడి దక్షిణ బంగాళాఖాతం మధ్య ప్రాంతములో మే 16 వ తేదీ సాయంత్రానికి తుఫానుగా మారే అవకాశం ఉంది. ఇది ప్రారంభంలో మే 17 వ తేదీ వరకు వాయువ్య దిశగా ప్రయాణించి, తరువాత మే 18 నుండి 20 వ తేదీలలో ఉత్తర ఈశాన్య దిశగా ఉత్తర బంగాళాఖాతం వైపు ప్రయాణించే అవకాశం ఉంది. రాగల 48 గంటలలో ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రం మరియు నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు వచ్చే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రాలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. శనివారం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో (గంటకు 30 నుండి 40 కిలో) తో పాటు ఉత్తర కోస్తా ఆంధ్రాలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో (గంటకు 30 నుండి 40కిలోమీటర్ల) తో పాటు ఉత్తర కోస్తా ఆంధ్రాలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

వలస కూలీలపై విరిగిన లాఠీ

అమానుషంగా వ్యవహరించిన పోలీసులు

సిఎం జగన్ ఆదేశాలు బేఖాతర్

గుంటూరు,మే16(ఆర్ఎన్ఎ): వలసకూలీలపై మరోసారి లాఠీ విరిగింది. సిఎం వైఎస్ జగన్ వారిపట్ల కరుణచూపి వారిని స్వవస్థలాలకు పంపాలని చేసిన సూచనలు బేఖాతరు అయ్యాయి. సరికాదా వారిపట్ల పోలీసులు అమానుషంగా వ్యయహరించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో శనివారం ఉదయం పోలీసులు లాఠీఛార్జి చేయడంతో కూలీలు భయంతో పరుగులు తీశారు.ఈనెల 15వ తేదీ సాయంత్రం రహదారిపై నడుచుకుంటూ వెళ్తున్న కూలీలను అటుగా వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్నా గమనించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వారిని పునరావాస కేంద్రాలకు తరలించి అక్కడి నుంచి స్వస్థలాలకు పంపించాలని అధికారులను ఆదేశించారు. దీంతో రహదారిపై వెళ్తున్న ఉత్తర్‌ప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్, ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన వెయ్యి మంది వలస కూలీలను తాడేపల్లిలోని విజయవాడ క్లబ్‌కు తరలించారు. వీరిలో కొంతమంది కాలినడకన వెళ్లేవారు, మరికొందరు సైకిళ్లపై వెళ్లేవారు ఉన్నారు. శనివారం ఉదయం పునరావాస కేంద్రంలో అల్పాహారం పంపిణీ చేస్తున్న క్రమంలో సైకిళ్లపై వచ్చిన కూలీలు కొందరు తిరుగు ప్రయాణమయ్యారు. సుమారు 150 మంది కూలీలు విజయవాడ కనకదుర్గమ్మ వారధి వద్దకు చేరుకోగానే పోలీసులు గుర్తించి అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు లాఠీఛార్జి చేయడంతో కూలీలు భయంతో పరుగులు తీశారు. అనంతరం వారందరినీ విజయవాడ క్లబ్‌కు తీసుకొచ్చి వివరాలు నమోదు చేసుకుంటున్నారు.

కరోనా చికిత్సల కోసం రోబోల సాయం

–ఉత్పత్తిలో ముందున్న జైపూర్ క్లబ్

జైపూర్,మే16(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి వ్యాప్తిని అరికట్టడానికి రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన క్లబ్ ఫస్ట్ కంపెనీ తన వంతుగా కృషి చేస్తోంది. ముఖ్యంగా కరోనా పేషెంట్లకు చికిత్స చేసే వైద్యులకు, ఆసుపత్రిలోని మిగతా సిబ్బందికి వైరస్ సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వీటిని అరికట్టడానికి సొంత

టెక్నాలజీతో రూపొందించిన సోనా2.5, సోనా 1.5, సోనా 0.5 రోబోలను ఈ సంస్థ తయారు చేస్తోంది. ఆసుపత్రుల్లోని డాక్టర్లు, హెల్త్ వర్కర్లకు వైరస్ సోకకుండా నివారించేందుకు రోబో సేవలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. పేషెంట్లు, హెల్త్ సిబ్బందికి మధ్య ఇంటరాక్షన్‌ను తగ్గించడంతోపాటూ పీపీఈ కిట్ల కొరత కారణంగా వాటి వినియోగాన్ని కూడా తగ్గించవచ్చు. పేషెంట్లకు ఫుడ్, మెడిసిన్స్ అందజేయడం, చెత్తను సేకరించే పనులను సైతం ఈ రోబోలు సులువుగా చేయగలవు. ఇందులో అమర్చిన కెమెరా ద్వారా రోగి ఏం చేస్తున్నాడో వైద్యులు తమ గదిలోని స్క్రీన్‌పై చూడవచ్చు. కోనా2.5, సోనా 1.5, సోనా 0.5 రోబోలు థర్మల్ స్క్రీనింగ్ చేయడంతో పాటూ మాస్కులు ధరించారా లేదా అనే విషయాలను కూడా గుర్తించగలవని సంస్థ ఎండీ భువనేశ్ మిశ్రా తెలిపారు. తాము తయారు చేస్తోన్న రోబోల్లో 95శాతం భారత ముడిసరుకులనే వాడుతున్నామన్నారు. ప్రపంచంలోనే తొలిసారిగా స్పైన్ టెక్నాలజీని ఉపయోగించి ఈ రోబోలను తయారు చేశామని చెప్పారు. ఈ టెక్నాలజీతో పనులు చ

నడిచి వెళ్లేవారిని ఎలా ఆపగలం?

వాళ్లను రైలు పట్టాలపై పడుకోకుండా ఎలా ఆపగలం
వార్తాపత్రికల క్లిప్పుల ఆధారంగా విచారించలేం
కీలక వ్యాఖ్యలుచేసిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): వలస కార్మికులను స్వస్థలాలకు నడిచి వెళ్లకుండా ఆపడం ఎవరికీ సాధ్యంకాదని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వారికి పునరావాసం, ఉచిత రవాణా కల్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించలేమని స్పష్టం చేసింది. కేవలం వార్తా పత్రికల క్లిప్పింగుల ఆధారంగా దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించలేమని కొట్టేసింది. వలస కార్మికులను సొంత రాష్ట్రాలకు పంపించేందుకు ఏర్పాట్లు చేశామని కేంద్రం కోర్టుకు తెలిపిన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేసింది. నడిచి వెళ్లేవాళ్లను ఎవరు మాత్రం ఆపగలరు? ఎలా వారికి నచ్చజెప్పగలరు? వాళ్లను రైలు పట్టాలపై పడుకోకుండా ఎలా ఆపగలం అని జస్టిస్ ఎల్ నాగేశ్వరరావు, జస్టిస్ సంజయ్ కౌల్, జస్టిస్ బీఆర్ గవాయ్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాదనలు వినిపిస్తున్న క్రమంలో పిటిషనర్, న్యాయవాది అలాఖ్ అలోక్ శ్రీవాస్తవ ఔరంగాబాద్‌లో 16 మంది వలస కార్మికులు రైలు పట్టాలపై మృత్యువాత పడిన విషయాన్ని న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన కోర్టు... ప్రతీ న్యాయవాది న్యూస్ పేపర్ చదివి ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నారు. మీరు ఆ క్లిప్పింగుల ఆధారంగానే మమ్మల్ని కూడా చర్యలు తీసుకోమంటున్నారు. ఆ ఘటన గురించి రాష్ట్రాన్ని మాట్లాడనివ్వండి. ఈ విషయంలో కోర్టు ఏ నిర్ణయం తీసుకోగలదు? మీకు ప్రత్యేకంగా ఓ పాస్ ఇప్పిస్తాం. మీరే అక్కడికి వెళ్లి ప్రభుత్వ ఆదేశాలను అమలయ్యేలా చూడండి. వలస కార్మికులు నడిచి వెళ్లకుండా ఆపండని బదులిచ్చింది. అదే విధంగా ఒకరు నడిచి వెళ్లాలో లేదో పర్యవేక్షించడం కోర్టుకు సాధ్యం కాదని.. అందుకే ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని పేర్కొంది. కాగా లాక్‌డౌన్ అమలు నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లోచిక్కుకుపోయిన వలస కార్మికులు కాలినడకన స్వస్థలాలకు వెళ్తున్న దృశ్యాలు విస్తృతంగా బయటపడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో లాక్‌డౌన్ నిబంధనలు

సడలించిన అనంతరం శ్రామిక్ రైళ్ల ద్వారా వారిని సొంత రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అయినప్పటికీ కొంతమంది నేటికీ నడిచి వెళ్తున్నారు. ఈ విషయం గురించి శ్రీవాస్తవ కోర్టును ఆశ్రయించగా... సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపిస్తూ... కేంద్రం ఏర్పాట్లు చేసింది. అయినా కొంతమంది నడిచే వెళుతున్నారు. వాళ్లంతా కాస్త ఓపిక పట్టాలి. వారి అవకాశం వచ్చేంత వరకు ఎదురుచూడాలని పేర్కొన్నారు.

సుప్రీం వేసవి సెలవులు రద్దు

కరోనా విపత్తు నేపథ్యంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి సెలవులను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.ఎ. బోబ్డే సెలవులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం మే 18 నుంచి జూన్ 19 వరకూ ఉన్నత న్యాయస్థానానికి వేసవి సెలవులు. అయితే కరోనా వైరస్ నియంత్రణకు దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అయిదు వారాల సెలవులలోనూ న్యాయస్థానం పని చేయనుంది. సెలవుల రద్దుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా లాక్‌డౌన్ వల్ల ఇప్పటికే పని దినాలను కోల్పోయామని, కాబట్టి వేసవి సెలవులను తగ్గిస్తూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసులను విచారించాలని జస్టిస్ ఎల్ఎన్ రావుతో కూడిన న్యాయమూర్తుల కమిటీ సిఫారసు చేసిన విషయం తెలిసిందే. దీంతో భారత అత్యున్నత న్యాయస్థానం కేసుల విచారణ కోసం ఐదు వారాల పాటు పని చేయనుంది. అలాగే కరోనా వ్యాప్తి నేపథ్యంలో న్యాయవాదులు, న్యాయమూర్తులు, ఇతర న్యాయ సిబ్బందికి కూడా కొత్త డ్రెస్ కోడ్ అమల్లోకి రానుంది.

ముంబై పోలీసులకు కరోనా టెన్షన్

1140మందికి పాజిటివ్‌గా గుర్తింపు

ముంబై,మే16(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో కరోనా వైరస్ విజృంభన కొనసాగుతున్నది. ఆ రాష్ట్ర పోలీస్ సిబ్బందిని సైతం మహమ్మారి పట్టిపీడిస్తున్నది. ఇప్పటికే అక్కడ 1140 మంది పోలీసులు కరోనా రక్కసి బారినపడ్డారు. వారిలో 268 మంది వైరస్ బారి నుంచి పూర్తిగా కోలుకుని డిశ్చార్జి అయ్యారు. 10 మంది మరణించారు. మిగతా 862 యాక్టివ్ కేసులు ఉన్నాయి. వారంతా వివిధ ఐసోలేషన్ కేంద్రాల్లో చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే కరోనా ప్రభావం మొదలైనప్పటి నుంచి ఐపీసీ సెక్షన్ 188 కింద రాష్ట్రంలో మొత్తం 1,08,479 కేసులు నమోదయ్యాయి. 231 మంది పోలీసులపై దాడులు జరిగాయి. పోలీసులపై దాడులకు సంబంధించి 812 మంది అరెస్టయ్యారు. ఇక రాష్ట్రంలో మొత్తం 20,626 మందిని అరెస్ట్ చేశారు. 58,568 వాహనాలను సీజ్ చేశారు. జరిమానాల రూపంలో రూ.4,36,74,894 సమకూరాయి. వైద్య సిబ్బందిపై దాడి ఘటనలు 37 చోటుచేసుకున్నాయి.

వలసకూలీలు ఇంటిబాట

ఇదిలావుంటే వేఊలాదిగా వలసకూలీలు ఇంటిబాట పడుతున్నారు. ముంబై ఛత్రపతి శివాజీ టర్మినస్ రైల్వేస్టేషన్ వద్ద వేలాదిమంది వలస కార్మికులు నాలుగు లైన్లలో కనుచూపు మేర బారులు తీరి నిల్చున్నారు. శర్కారు నడుపుతున్న శ్రామిక్ రైళ్లు తమను ఇంటికి చేరుస్తాయనే ఆశతో వారు ఎదురు చూస్తున్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ముంబైతోపాటుగా మహారాష్ట్ర లోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న ఐదు లక్షల మందికిపైగా సొంతూళ్లకు వెళ్లేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు. వారిని కదిలిస్తే ఒక్కొక్కరి ఆలోచన ఒక్కో విధంగా ఉంది. 'ఇక్కడ పడ్డ బాధలు చాలు బాబూ.. మళ్లీ ఇటువేపు రాము. ఈ మహానగరంలో మావి దిక్కులేని బతుకులయ్యాయి. ప్రభుత్వం మా కష్టాలను తీర్చేందుకు ఏమీ చేయలేదు. కలోగంజో తాగి ఊళ్లోనే ఉంటాం' అని ఓ వలస కార్మికుడు చెప్పాడు. అయితే కష్టాలు అందరూ పడ్డారు. కానీ అందరూ ఇక రాము బాబూ అనడం లేదు. 'నగరంలో అంతా సర్దుకున్నాక మళ్లీ వస్తాం.. కరోనా కష్టకాలంలో నగరం మమ్మల్ని ఆదుకునేందుకు ఏమీ చేయని మాట నిజమే. కానీ పని దొరకాలంటే ఇక్కడే. అన్నీ సవ్యంగా ఉంటే ఇంతకు మించిన నగరం మరొకటి లేదు' అని మరో కార్మికుడు అన్నాడు. లాక్‌డౌన్‌తో ఉన్నచోట ఇరుకున పడిపోయి వలస కార్మికులు పడిన యాతనలు ఇన్నీఅన్నీ కావు. ఉండలేక కొందరు ప్రయాణ సాధనాలు లేకపోవడంతో కాలినడకన బయలుదేరి నరకం అనుభవించారు. కేంద్రం ఎట్టకేలకు సమస్య తీవ్రత గుర్తించి శ్రామిక్ రైళ్లను ప్రారంభించింది. పదిలక్షల మందికిపైగా కార్మికులు రైళ్లలో స్వస్థలాలకు చేరుకున్నారని ప్రభుత్వం ప్రకటించింది.

పేదలకు నేరుగా నగదు బదిలీ చేయాలి

అంతర్జాతీయ రేటింగ్స్‌కు భయపడే చేయడం లేదు
ప్యాకేజీలతో లాభం లేదన్న రాహుల్

న్యూఢిల్లీ,మే16(ఆర్ఎన్ఎ): కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్యాకేజీలతో పేదలకు సత్వరంగా చేకూరే ప్రయోజనం ఏమీ లేదని వయనాడ్ కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ అన్నారు. వారికి నేరుగా డబ్బులు జమచేస్తేనే లాభమని అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇవాళ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు నగదు అవసరం చాలా ఉందన్నారు. ఆర్థిక ప్యాకేజీ అంశంపై ప్రధాని మోడీ పునరాలోచించాలన్నారు. నగదు బదిలీలపై ప్రధాని దృష్టిపెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద 200 రోజుల పనిదినాలు కల్పించాలని రాహుల్ తెలిపారు. రేటింగ్స్ పడిపోతాయన్న ఉద్దేశంతో నేరుగా నగదు బదిలీ చేయడం లేదని ఆరోపించారు. లోటు పెరిగితే, రేటింగ్ పడిపోతుందన్న భయంతో ప్రభుత్వం ఇలా చేస్తోందని విమర్శించారు. భారత్‌కు అంతర్జాతీయ రేటింగ్స్ ఎలా వస్తాయో కూడా రాహుల్ చెప్పారు. రైతులు, కార్మికులు, చిన్న,మధ్య తరహా వ్యాపారవేత్త లతో రేటింగ్స్ మెరుగుపడుతుందని, అందుకే వారికి డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. నిరుపేదలు, వలస కార్మికుల దీన పరిస్థితులను నిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్న మీడియాకు రాహుల్ అభినందనలు చెప్పారు. వేరువేరు ప్రమాదాల్లో మృతిచెందిన వలస కూలీల కుటుంబాలకు సంతాపం తెలిపారు. లాక్‌డౌన్‌ను ఎత్తివేసే ప్రక్రియను చాలా చాకచక్యంగా జరగాలన్నారు. ఇదొక ఈవెంట్ తరహాలో కాకుండా, ఓ పక్రియ తరహాలో జరగాలని రాహుల్ సూచించారు. ఇలాంటి సమయంలో వృద్ధులు, రోగుల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఒకర్ని తప్పుపట్టే సమయం ఇది కాదని, కానీ వలస కూలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. అందరం కలిసి వారిని ఆదుకోవాలన్నారు. అధికారంలో ఉన్న బీజేపీ, అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన వారికి నేరుగా నగదు ఇవ్వాలన్నారు. రాబోయే ఆర్థిక సునామి గురించి కూడా ఆలోచించాలన్నారు.

కడుపునిండా నీరివ్వండి.. తాగునీటిపై అధికారులకు ఎర్రబెల్లి ఆదేశం..

హైదరాబాద్, మే 16:దేశంలో విజయవంతమైన పథకంగా, సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పథకాన్ని ప్రజల డిమాండుకు అనుగుణంగా ఉండాలన్నారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. హైదరాబాద్‌లోని మిషన్ భగీరథ (గ్రామీణ మంచినీటి పథకం) కార్యాలయం నుంచి రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్సీ, ఇఇలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రజావసరాలు తీరే విధంగా మంచినీటిని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మిషన్ భగీరథ పథకం కింద రాష్ట్రంలోని 23,968 ఆవాసాలకు నూటికి నూరు శాతం భూ ఊపరితల ఆరోగ్యవంతమైన మంచినీటిని అందిస్తున్నామన్నారు. 55,59,172 ఇండ్లకు వందకు వంద శాతం నీరందుతుందన్నారు. 19 ఇన్ క్ వెల్స్, 50 నీటి శుద్ధి కేంద్రాలు, 1163 సర్వీస్ రిజర్వాయర్లు, 441 సంపులు మౌలిక సదుపాయాలుగా మంచినీటిని అందిస్తున్నామన్నారు. అలాగే లక్షా 46వేల కి.మీ. పైపు లైన్ల ద్వారా ఈ మంచినీటిని అందిస్తున్నామని మంత్రి వివరించారు. దేశంలోనే ఇంత పెద్ద మొత్తంలో మంచినీటిని అందిస్తున్న రాష్ట్రం లేదన్నారు. గతంలో సీఎం కేసీఆర్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సింగూరు నీటిని సిద్దిపేటకు అందించిన ప్రయోగాత్మక, విజయవంతమైన స్కీంని రాష్ట్రానికి అమలు చేస్తున్నామన్నారు.

అయితే ఎండాకాలంలో కత్తెర కార్తె వచ్చిందని, ఈ నెల రోజుల పాటు ఎండలు దంచి కొ్టా అవకాశం ఉందన్నారు. ఈ దశలోనే మంచినీటి వాడకం కూడా ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమయంలో అధికారులు మరింత అప్రమత్తులై పని చేయాలని సూచించారు. ప్రతి రోజూ, ప్రతినిత్యం నిరంతరం మానిటరింగ్ చేయాలని, మంచినీరు అందడంలేదన్న గ్రామం కానీ, గల్లీ కానీ లేకుండా జాగ్రత్త పడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమస్యలేమైనా వస్తే వెంటవెంటనే పరిష్కరించే విధంగా సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. కరోనా, లాక్ డౌన్ ల కారణంగా పెండింగులో ఉన్న పనులేవైనా ఉం వాటిని సత్వరమే పూర్తి చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మిషన్ భగీరథ సలహాదారు జ్ఞానేశ్వర్, ఇఎన్ సి కృపాకర్ రెడ్డి, సిఇలు విజయ్ ప్రకాశ్, జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసరావు, చక్రవర్తి, శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, వినోబాదేవి తదితరులు పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు పళ్లు, మజ్జిగ పంపిణీ

ఖమ్మం,మే16(ఆర్ఎన్ఎ): ఉపాధి కూలీల పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఉదార స్వభావం చూపించారు. మండుటెండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు ఎమ్మెల్యే వెంకట వీరయ్య.. మంత్రి పువ్వాడ అజయ్ ఆధ్వర్యంలో మాస్కులతో పాటు బత్తాయిలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు బత్తాయిలు, మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమన్నారు. లాక్‌డౌన్ సమయంలో నల్లగొండ జిల్లా బత్తాయి రైతులను ఎమ్మెల్యే ఆదుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. 450 క్వింటాళ్ల బత్తాయిలను కొనుగోలు చేసి ఉపాధి హామీ కూలీలకు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని, కలెక్టర్ కర్ణన్, అదనపు కలెక్టర్ స్నేహలత పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్‌లో అదుపుతప్పి బోల్తాపడ్డ ట్రక్కు

రోడ్డుప్రమాదంలో 6గురు వలసకార్మికుల దుర్మరణం

భోపాల్,మే16(ఆర్ఎన్ఎ): మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. వలస కార్మికులతో వెళ్తున్న ట్రక్కు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు మృతి చెందగా, మరో 19 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సాగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదం మధ్యప్రదేశ్‌లోని సాగర్ - ఛత్తార్‌పూర్ సరిహద్దులో శనివారం ఉదయం చోటు చేసుకుంది. ఈ కార్మికులంతా మహారాష్ట్ర నుంచి యూపీకి వెళ్తున్నారు.

ఘటనాస్థలిలో హృదయవిదారక దృశ్యాలు పలువురిని కంటతడి పెట్టించాయి. ఓ చిన్నారి తన తల్లి మృతదేహం వద్ద ఏడ్చిన ఘటన అందరినీ కలిచివేసింది. మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ప్రమాదస్థలిలో పోలీసులు, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాద ఘటనపై మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని సీఎం ప్రార్థించారు. యూపీలోని ఔరయ జిల్లాలో శనివారం తెల్లవారుజామున 3 గంటలకు చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో 24 మంది వలస కూలీలు మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా గడిచిన 24 గంటల్లో 31 మంది వలస కార్మికులు రోడ్డుప్రమాదాలకు బలయ్యారు.

హిమాయత్ సాగర్ ప్రాంతంలో చిరుత ఆచూకీ

రంగారెడ్డి,మే16(ఆర్ఎన్ఎ): గత మూడు రోజులుగా తప్పించుకు తిరుగుతున్న చిరుతపులి ఆచూకీ లభించింది. రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్ సాగర్‌లో చిరుతపులి నీళ్లు తాగుతుండగా చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో చిరుత కోసం హిమాయత్‌సాగర్ వద్ద పోలీసులు, అటవీశాఖ అధికారులు గాలిస్తున్నారు. మే 14న నగర శివారులోని కాటేదాన్ అండర్ బ్రిడ్జ్ వద్ద రోడ్డుపై తిరుగుతూ చిరుతపులి కనిపించింది. అయితే అటవీశాఖ అధికారులు దానికి మత్తు ఇచ్చేలోపే అది తప్పించుకుంది. రోడు పక్కనే ఉన్న ఫాంహౌస్‌లోకి వెళ్లిన చిరుతపులి, వ్యవసాయ యూనివర్సిటీలోని దట్టమైన పొదల్లోకి తప్పించుకుపోయింది. దీంతో అప్పటి నుంచి అధికారులు చిరుత ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

కారు ప్రమాదంలో ముగ్గురు మృతి

నిజామాబాద్,మే16(ఆర్ఎన్ఎ): జిల్లాలోని డిచ్‌పల్లి మండలం నాకతండా వద్ద జరిగిన కారు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు. కేరళ రిజిస్ట్రేషన్‌తో ఉన్న స్కార్పియో కారు 44వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న టిప్పర్‌ను వెనకనుంచి ఢీకొట్టింది. దీంతో ముగ్గురు మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను నిజామాబాద్‌లోని దవాఖానకు తరలించారు. మృతుల్లో ఏడాదిన్నర వయస్సు కలిగిన చిన్నారి కూడా ఉన్నది. వీరు కేరళలోని కోజికోడ్‌కు చెందినవారని, బీహార్‌లోని నవాడా నుంచి కేరళ వెళ్తున్నారని పోలీసులు వెల్లడించారు. బీహార్‌లో ఓ ప్రైవేటు పాఠశాలను నడుపుతున్నారని తెలిపారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మాంసం దుకాణాలకు మార్గదర్శకాలు విడుదల

వ్యర్థాలను జాగ్రత్తగా పడేయాలి
షాపుల్లో పారిశుద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి

హైదరాబాద్,మే16(ఆర్ఎన్ఎ): కోడి, మేక, చేపల మాంసం దుకాణాలు వ్యర్థాలను రోడ్లపై పడేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పురపాలక శాఖ హెచ్చరించింది. పట్టణాల్లో మాంసం దుకాణాలన్నింటినీ గుర్తించి వాటికి సం బంధించిన వ్యర్థాల సమీకరణ, తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పురపాలక శాఖ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ ఆదేశించారు. పశు వధశాలల వ్యర్థాలను బయో మెథనేషన్ పక్రియ ద్వారా అక్కడికక్కడే నిర్వీర్యం చేయాలని సూచించారు. మాంసం దుకాణదారులందరూ తప్పనిసరిగా ఈ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా దుకాణంలో లీక్ ప్రూఫ్ చెత్తబుట్టలుండాలి. పనిముట్లు, కంటైనర్లను క్రమం తప్పకుండా వేడి నీళ్లతో కడగాలి. నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలి, డిస్‌ఇన్‌ఫెక్ట్ చేయాలి. వర్కర్లు అప్రాన్‌లు, హెడ్‌గేర్, గ్లౌజులను తప్పనిసరిగా ధరించాలి

ఫినాయిల్, బ్లీచింగ్ పౌడర్ వంటి కీటక నివారణిలను క్రమం తప్పకుండా దుకాణ ప్రాంగణంలో చల్లాలి. దుకాణంలో వీటిని లభ్యంగా ఉంచుకోవాలి. కార్మికులకు చర్మవ్యాధులు ఉండరాదు, గోళ్లు పెంచుకొని ఉండరాదు .ఈగలు ఉండరాదు. బాలకార్మికులతో పని చేయించుకోరాదు. ఏవైనా ఉల్లంఘనలుంటే వినియోగదారులు ఫిర్యాదు చేసేందుకు వీలుగా మున్సిపల్ అధికారుల పేర్లతో దుకాణంలో బోర్డు ఏర్పాటు చేయాలి. రోజుకు టన్ను కంటే ఎక్కువ మొత్తంలో మాంసం వ్యర్థాల ఉత్పత్తి ఉంటే బయో మెథనేషన్ పక్రియ ద్వారా వీటిని నిర్వీ ర్యం చేయాలన్నారు. అంత కంటే తక్కువ ఉంటే అత్యంత లోతుగా పూడ్చి వేయాలన్నారు. మాంసం వ్యర్థాలతో ఎరువుల తయారీకి అవకాశం ఉంటే పరిశీలన జరపాలి. ఇలా తయారైన ఎరువులను హరితహారం కోసం వినియోగించాలని సూచనలు చేశారు.

ఇఫ్తార్‌కు పండ్లు పంపిణీ చేసిన తిరుపతిరెడ్డి

వేములవాడ, మే 16(నేటినిజంప్రతినిధి):కరోనా వ్యాప్తి సందర్భంగా లాక్ డాన్ అమలవుతున్న సమయంలో వచ్చిన రంజాన్ మాసం ఆర్థికంగా ఇబ్బందులతో అల్లాడుతున్న ముస్లిం సోదరులకు ప్రతిరోజూ ఉపవాస దీక్షలు వుంటున్నందున వారికి ఇఫ్తార్ కోసం పండ్లను శనివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ పల్లి గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి పంపిణీ చేశారు .ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఈ మహమ్మారి కరోనా వైరస్ ప్రపంచానికి కష్టాలు తెచ్చిపెట్టిందని అందుకే ఈ కష్టకాలంలో వచ్చిన పవిత్రమైన రంజాన్ మాసంను ముస్లింలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ నిరుపేదలకు తోచిన సాయం అందించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు గుడిసె సదానందం , పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

నల్ల జెండాను ఎగురవేసిన నిరసన తెలిపిన బిజెపి నాయకుడు

వేములవాడ, మే 16(నేటినిజం ప్రతినిధి):జీవో 203 నిరసనగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు వేములవాడ శనివారం జిల్లా బిజెపి దళిత యువ మోర్చా అధ్యక్షుడు కుమ్మరి శంకర్ తన ఇంటిపై నల్ల జెండాను ఎగురవేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏకపక్ష గా నిర్ణయంచడం తీవ్ర అభ్యంతకరం అని ఈ నిర్ణయం తెలంగాణకు అన్యాయానికి గురవుతుందని అన్నారు .

ఆంధ్రప్రదేశ్ జారీ చేసిన జీ ఓ తో తెలం గాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగే అవకాశ ముందని ,రంగారెడ్డి ,మహబూబ్‌నగర్ , నల్లగొండ జిల్లాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు

అభాగ్యుల ఆనంద దాత కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ కు కోవిడ్ -19 సేవకా అవార్డు

వేములవాడ, మే 16(నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరు తమ కంటే ఏదో సాధించాలని, జీవితంలో ముందుకు వెళ్లాలని ఆశించడం సర్వ సాధారణం, కానీ ఇతరులకు ఆనందం పంచుతూ తను ఆనందాన్ని పొందడం అనే వ్యక్తి త్వం కొందరిలో నే ఉంటుందని అలాంటి కోవకు చెందిన వ్యక్తిగా కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ ముందుంటా ముందుంటా డు.

వెళ్లాలని కానిస్టేబుల్ వ్యక్తిగాకరోనా మహమ్మారి విజృంభిస్తున్న వేల యువ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి వారు ఆన్లైన్ లో కోవిడ్ -19 సేవకా అవార్డుకు వేములవాడ టౌన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గొడిశెల రాజశేఖర్ గౌడ్ ని ఎంపిక చేశారు.

ప్రస్తుత పరిస్థితి లో స్వయంగా కలిసి సన్మానించలేక ఆన్లైన్ లో ప్రశంశా పత్రం పంపుతున్నాము అని సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా" ఎర్రం.పూర్ణ శాంతి గుప్తా, నేషనల్ చైల్డ్ అండ్ ఉమెన్ డెవలప్మెంట్ కౌన్సిల్ నేషనల్ సెక్రటరీ, ఐ వి ఎఫ్ స్టేట్ మహిళా విభాగ్ సేవాదళ్ చైర్ పర్సన్ తెలిపారు.

ఈ సందర్భంగా గొడిశెల రాజశేఖర్ మాట్లాడుతూ ఒక వైపు పోలీస్ గా కొరోనా పై ప్రత్యేక విధులు నిర్వర్తిస్తూనే యాచకులకు, అభాగ్యులకు అన్నదానం సరుకుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేయటం వల్ల ఈ అవార్డు కి ఎంపిక చేయటం సంతోషం గా ఉందని, సేవను గుర్తించి అభినందించటం గొప్ప విషయం అని, ప్రశంశలకు అవార్డు ల కోసం తాను సేవ చేయటం లేదని మానవత్వం తో అదినా భాద్యత గా భావిస్తున్నాను అని, అవార్డు లు అనేవి కొత్త ఉత్సహం ఇస్తాయి అని తెలిపారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas, Ph.No.040- 2766 2477.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.